ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 346, పేజీలు : 12 వెల : 8.00


శబరిమలలో మకర జ్యోతి దర్శనం 2లో

జోడో యాత్రలో విషాదం కాంగ్రెస్ ఎంపి మృతి 5లో

## శుభాకాంక్షలు



మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**-డా॥ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

### సెలవు

పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ మంగళవారం.

# సంబరాల సంక్రాంతి



సంక్రాంతి వేడుకల్లో హరిదాసుకు బిక్షవేస్తున్న సిఎం జగన్ దంపతులు

## కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్

### రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సాయం లభిస్తుందన్న సిఎం

### తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల జీవితాల్లో ప్రతినిత్యం సంక్రాంతులను నిలిపేదిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యతినిస్తున్న ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభించినప్పుడే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుందన్నారు.గతంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు రంగంలో దళారీతనం అధికంగా ఉండేదన్నారు. రైతులను నిలువునా దోపిడి చేసే ఆ వ్యవస్థకు ప్రభుత్వం చెక్‌పెట్టిందన్నారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి,తదనుగుణంగా కొనుగోళ్లు జరిగే విధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సంక్రాంతి పండుగ వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతలకు అత్యంత ముఖ్యమైనదన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. వేడుకల్లో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ.ప్రభుత్వచీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,మంత్రి జోగి రమేష్, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ≫2



## నేటి నుంచి వందే భారత్

### తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీయనున్న హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆంగ్ల నూతన సంవత్సరంలో తెలుగు వారి తొలి పండుగ అయిన సంక్రాంతి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ, అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో తిరిగే వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15న వర్చువల్ ద్వారా జరిగే ≫2

## ప్రతి మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోడి సర్కారు పనిచేస్తుందని, ఇందులో భాగంగా 10లక్షల ఉద్యోగాల భర్తీనిలక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తాము 10లక్షల ఉద్యోగాల భర్తీని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి నెల లక్షల ఉద్యోగాల భర్తీ కోసం మూడో వారంలో ఉద్యోగ ప్రకటన ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. ఈనెల 20న మరికొందరికి అపాయింట్ మెంట్ లెటర్లు అందజేస్తామని అన్నారు. ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా లక్షా 50వేల వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వెల్‌నెస్ సెంటర్లలో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో దేశవ్యాప్తంగా 387 మెడికల్ కాలేజీలు ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 606కు పెరిగిందన్నారు. ఏడు ఎయిమ్స్ ఆసుపత్రుల స్థానంలో ఇప్పుడు 22కు ≫2

## వెనక్కి తగ్గని 'కోళ్లు'



### కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతున్న పందాలు

### పోటీలను నియంత్రించలేక చేతులెత్తేసిన పోలీసులు

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.,ప్రభుత్వ ఆదేశాలను, ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కోవిడ్‌ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్‌టాప్‌ల నుంచి ఆన్‌లైన్‌లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బ్యాచ్‌లున్నారు. అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్‌లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు. పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. అనేక బరులను అధికార,విపక్షాల నాయకులు కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు.బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు, ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.జనం కోవిడ్‌ను లెక్కించని పరిస్థితి.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంపై ప్రభావం చూపిన కరోనాతో పాటు, మనిషిలోని చెడును తగులబెట్టి మన చుట్టూ మంచిని విస్మరించడమే ఈ భోగి మంటల అంతరార్థగా మంత్రి పేర్కొన్నారు. పాడిపంటలుచేతికొచ్చే సమయంలో చేసుకునే సంక్రాంతి ≫2



నెల్లూరులో శనివారం భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కుటుంబ సభ్యులు

## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లు సోదా

### లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయంలో సిబిఐ అధికారులు శనివారం నాడు సోదాలు చేబట్టారు. ఇంతకు ముందు పలుమార్లు ఆయన ఇంటితో పాటు ఢిల్లీలోని ఢిల్లీ సచివాలయంలో గల సిసోడియా కార్యాలయంలో తనిఖీలు చేబట్టిన సిబిఐ అధికారులు మరోసారి రెండు చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించిన సిబిఐ అధికారులు ఆయన ఇంట్లోని లాకర్లను తెరిపించి అందులోని పత్రాలను పరిశీలించారు. గంటన్నర పాటు సిబిఐ అధికారులు రెండు చోట్ల తనిఖీలు చేబట్టారు. కాగా సిబిఐ అ ధికారులు తన ఇంటితో పాటు కార్యాలయంపై దాడులు నిర్వహించిన విషయమై సిసోడియా ట్విట్ చేస్తూ సిబిఐ ఎన్నిసార్లు దాడులు నిర్వహించినా ఆ విభాగం అధికారులకు ఏమీ దొరకదని తెలిపారు. లిక్కర్ స్కాంలో ఏమీ జరగలేదని, ఇందులో తాను నిర్దోషినని ఆయన తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు సిబిఐ కానీ ఏ విభాగం దాడులు చేసినా ఏమీ లభించదని ఆయన వ్యంగంగా తెలిపారు. కాగా ఈ స్కాంలో మనీష్ సిసోడియా పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో మాత్రం ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించక పోవడం గమనార్హం.






## జిఒ-1 ప్రతులు భోగిమంటల్లో వేసిన చంద్రబాబు

### ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన

3లో



శనివారం యర్రాతివారిపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## రాష్ట్రానికి మంచిరోజులు

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సదుం, జనవరి 14 ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మెహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 2019వ సంవత్సరం నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర విద్యుత్ అటవీ, పర్యావరణ, భూగర్భగనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన యర్రాతివారిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ నారావారి పల్లెకు వచ్చిన చంద్రబాబునాయుడు శుభమా అని పండుగ చేసుకోకుండా తనను తలచుకుంటూ జిఒ నెంబరు 1ని దహనం చేస్తు ఏడుస్తున్నాడన్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు ఇదేవిదంగా ఏడిచాడని ఇప్పుడు జగన్‌ను, మంత్రి వర్గాన్ని చూసి ఏడుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయనిచంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా వాసులు ముఖ్యమంత్రులుగా పని చేసినా ఈజిల్లాకు ఏమి చేసింది లేదన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచి జిల్లాలో చంద్రబాబు ఎక్కడా మెజారిటి సాధించలేదని చెప్పారు. టిడిపి రౌడీలను, గూండాలను పుంగనూరులో తిప్పుతూ ప్రజలకు నష్టాలు కలిగిస్తుంటే వారిపై కేసులు పెట్టకూడదని చెప్పడం సిగ్గుచేటన్నారు. మీకార్యకర్తలు అరాచకాలు చేస్తుంటే చూస్తూ వదిలేయాలా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనవసరంగా మిధున్‌రెడ్డిని జైలులో పెట్టించలేదా అని నిలదీశారు. మద్యంతర ఎన్నికలు వస్తాయని చంద్రబాబు అనుకుంటున్నాడని, ఆఎన్నికలు కాదు ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పకుండా సిఎం అవుతాడని చెప్పారు. ఆరోజు కూడా ఈరోజు ఏడ్చినట్లే ఏడుస్తావని జిల్లాలో ముఖ్యమంత్రిగా ఉండి ఏమి చేశావో చెప్పాలన్నారు. నువ్వు చేయలేని పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేశాడన్నారు. అప్పట్లో పేదలకు ఇళ్లు ఇచ్చి ≫2






గుజరాత్‌లోని ఓ దేవాలయంలో గోమాతకు హారతి ఇస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## శబరిమలలో మకర జ్యోతి దర్శనం

శబరిమల, జనవరి 14: హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించి పోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరదీస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలం మేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తులు పరవశించిపోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషలు పెట్టగా శబరి గిరులు ప్రతిధ్వనించాయి. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తూ అయ్యప్ప స్వామిని చూసినట్లేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది.



శనివారం విజయవాడలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, కళాకారులతో సిఎం జగన్ దంపతులు

# నేటి నుంచి వందే భారత్

≫ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారంఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెం.02844 తొలి వందే భారత్ హైస్పీడ్ రైలు ప్రత్యేక సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రారంభం రోజున సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 02844వ వందేభారత్‌ప్రత్యేక రైలు సర్వీసులు ఆదివారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి విశాఖపట్నంకు రాత్రి 8:45 గంటలకు చేరుకుంటుంది. ప్రజల సందర్శనార్థం ప్రారంభం రోజున మార్గ మధ్యంలో, చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ నెల 16 సోమవారం నుంచి శనివారం వరకు (ఆదివారం మినహా) విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య ప్రతిరోజు తిరిగే నెంబర్ 20833/34 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల వివరాలను రైల్వే బోర్డు కోచింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా విడుదల చేశారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20833 వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ప్రతిరోజు ఉదయం 5:45 గంటలకు బయల్దేరి, రాజమండ్రి 07:55/57, విజయవాడ 10:00/05, ఖమ్మం 11:00/01, వరంగల్లు 12:05/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20834 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం నుంచి శనివారం ప్రతి రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, వరంగల్లుకు సాయంత్రం 4:35/36, ఖమ్మం 05:45/46, విజయవాడ 07:00/05, రాజమండ్రి 08:58/9:00 విశాఖపట్నంకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణంలో 25శాతంనుంచి 45శాతమేర సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

≫ అందుబాటులోకి వచ్చాయన్నారు. 2024లో మరో తొమ్మిది ఎయిమ్స్ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. మంత్రి కెటిఆర్ చదువుకున్న అజ్ఞాని అని అన్నారు. జీవిత మంత్రి పదేపదే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. అనాథ పిల్లలకు కుర్‌కురే ప్యాకెట్లు పంచిపెడితే తప్పుబట్టడం ఎంత వరకు కరెక్ట అన్నారు. సిఎం కెసిఆర్ కంటే మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బిజెపిలో కష్టపడి సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కెటిఆర్‌లాగా మంత్రి కాలేదన్నారు. కరోనా సమయంలో గాంధీఆసుపత్రికి వెళ్లి బాధితులకు ఎన్నిసార్లు పరామర్శించానో ప్రజలకు తెలుసునన్నారు.

# సంబరాల సంక్రాంతి

≫ ఎంపి నందిగం సురేష్ తదితరులుపాల్గొన్నారు. సంబరాల్లో గోదాదేవి కళ్యాణం, సంప్రదాయక గంగిరెద్దులు, హరిదాసులు, కనకతప్పెట్లు, ఇతర మేళతాళాలతో సందడి వాతావరణం చోటు చేసుకుంది. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సిఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయసిద్ధంగా నామకరణం చేశారు. హరిదాసులకు సిఎం జగన్ దంపతులు భిక్షవేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు. ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు, సిఎంఓ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. వ్యవసాయరంగానికి చెందిన పలుఅంశాలకు సంబంధించి వ్యవసాయరంగానికి అనువర్తింపులో మనం భారీగా నిధుల కేటాయిస్తున్నామన్నారు, పెట్టుబడిసాయం కోసం రైతుభరోసా ద్వారా ఏడాదికి రూ.13500లను మూడు విడతలుగా ఒక్కొక్క రైతుఖాతాకు జమ చేస్తున్నామన్నారు. తద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం ఉండేం దుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం చేసే ప్రతి పని రైతులకు మేలు చేసేదిగా ఉంటుందన్నారు. రైతుభరోసా కేంద్రాలు, పంటలకు పగటిపూట 9గంటలు నిరంతరాయ ఉచిత విద్యుత్తు, మల్టీపర్పస్ సెంటర్లద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పండించిన ధరకు గిట్టుబాటుధరరాదనే దిగులు రైతుల్లో ఉండకూడదన్నారు. కనీస మద్దతు ధర అందక రైతు నష్టపోకూడదన్నారు. రైతుల ఉత్పత్తులకు గ్రామంల్లో కూడా మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడానికి జనతా బజారుల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న రిలయెన్స్, ఐటీసీ, పీఅండ్‌జీ, హిందుస్తాన్ లీవరు వంటి సంస్థలు కూడా జనతా బజారుల్లోకి రావాలన్నారు. ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫారం మీద మరింత దృష్టి కేంద్రీకరించడంతో పాటుగా బహిరంగమార్కెట్‌లో ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుదారుల ఇవరాలను డేటా ఆ ఫ్లాట్‌ఫారంకు అనుసంధానం చేయాలని అధికారులను సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ సీజన్‌లో కూడా దాదాపు రూ.5వేల కోట్లమేరకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు జరగాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో మార్కెట్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్లో పోటీ పెరగాలన్నారు. ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రైతన్నకు మనం మెరుగైన ధరను ఇస్తే, మార్కెట్లో మరింతగా రేటు వచ్చే అవకాశం ఉందన్నారు. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకి పెంచేందుకు ప్రభుత్వమే ఉత్పత్తులను కొని మార్కెట్లో పోటీ పెంచుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో చేపట్టిన చర్యలను కచ్చితంగా వారికి వివరించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సహాయకులు అన్ని విధాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు కూడదని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 24 పంటలకుగాను మద్దతుధరలను ప్రకటించిన విషయం రైతులందరికి అవగాహన కావాలన్నారు. దేశచరిత్రలోనే ఎన్నడులేని రీతిలో పసుపు పంటకు క్వింటాకు రూ.6850 మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.7000లకుపైగా మద్దతుధరను నిర్ణయించామన్నారు. ధాన్యం గ్రేడ్‌కి క్వింటాకు రూ,1888లకు, ధాన్యం సాధారణ రకాలకు క్వింటాలుకు రూ.1868లు గిట్టుబాటు ధర ప్రకటించినట్లు తెలిపారు. కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, వరిగలు, ఊదలు, సామలు వంటి చిరుధాన్యాలకు క్వింటా ఒక్కింటికి రూ.2500లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సంకరజాతి జొన్న వంగడాలుకు క్వింటా ఒక్కింటికి రూ.2620ని గిట్టుబాటు ధరగా ప్రకటించారు. పశువుల దాణాగా వినియోగించే జొన్నలకు క్వింటా ఒక్కింటికి రూ.1850గా గిట్టుబాటు ధరలను ప్రకటించారు. జొన్నల్లో మాల్‌దండి రకానికి క్వింటాకి రూ.2640లు, సజ్జలు క్వింటాలుకు 2150, రాగులకు క్వింటాలు రూ.3295లు, మొక్క జొన్నకు క్వింటా ఒక్కింటికి రూ.1850లు గిట్టుబాటు ధరలను ప్రకటించారు.. కందులు క్వింటా ఒక్కింటికి రూ.6000గిట్టుబాటు ధరను ప్రకటించారు. పెసలుకు క్వింటా ఒక్కింటికి రూ.7,196ను గిట్టుబాటు ధరగా ప్రకటించారు. ఖరీఫ్‌లో అక్టోబరు నుంచి డిసెంబరు వరకు రబీలో ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కొనుగోళ్లను సాగిస్తారు. మినుములకు క్వింటా ఒక్కింటికి రూ.6000 గిట్టుబాటు ధరను ప్రకటించారువేరుశనగకు క్వింటా ఒక్కింటికి రూ.5275 గిట్టుబాటు ధరనుప్రకటించారు. కొబ్బరి(మర)కు క్వింటాఒక్కింటికి రూ.9960, కొబ్బరి బాల్‌కు రూ.10300లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. పత్తి(పొట్టిపింజ)కు క్వింటా ఒక్కింటికి రూ.5,515, పత్తి(పొడవు పింజకు)కుకి వ్వింటా ఒక్కింటికి రూ.5825 మద్దతు ధరను ప్రకటించారు. బత్తాయి, చినీ(మౌసంబీ)లకు క్వింటా ఒక్కింటికి రూ.1400లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. శనగలుకు క్వింటా ఒక్కింటికి రూ.5100లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సోయాబీన్ క్వింటా ఒక్కింటికి రూ.3880లు గిట్టుబాటు ధర ప్రకటించామన్నారు. పొద్దుతిరుగుడు క్వింటా ఒక్కింటికి రూ.5885లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటుగా, మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పనతో పాటు మార్కెటింగ్ తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ప్రకటిస్తూ ప్రభుత్వం ప్రచురించిన పోస్టరు ప్రతి రైతుభరోసా కేంద్రంలోను, గ్రామ సచివాలయంలో ప్రకటించాలని అధికారులకు సూచించారు, చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:14/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 372597
2nd Prize Rs.7000/- 63863
3rd Prize Rs.3500/-
11129 15100 37729 40419 41850
68350 86466 91513 93161 93676
4th Prize Rs.200/-
0960 1592 3763 4441 5197 5685 6625
8613 9057 9882
5th Prize Rs.100/-
1582 1606 2033 2951 3606 4469 6502
6640 7426 7606
6th Prize Rs.50/-
0080 1326 2972 4049 6172 7654 9030
0126 1430 3027 4095 6499 7724 9103
0348 1587 3087 4184 6710 7821 9339
0395 1641 3112 4478 6800 7851 9349
0405 1645 3246 4485 6828 7886 9479
0415 1785 3314 4601 6927 7894 9566
0417 2037 3352 4632 7009 8094 9595
0614 2127 3605 4882 7054 8199 9680
0633 2297 3666 4976 7089 8242 9826
0640 2306 3714 5050 7098 8273 9909
0647 2309 3801 5248 7163 8286
0868 2370 3831 5375 7268 8612
0974 2416 3885 5680 7325 8627
1046 2771 3890 5744 7381 8634
1199 2913 3900 5959 7626 8962

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 197273
2nd Prize Rs.7000/- 69848
3rd Prize Rs.3500/-
03554 28541 47089 49982 57236
59075 62175 64791 79908 95405
4th Prize Rs.200/-
0971 1309 1373 3015 3031 4826 5082
6228 7225 8738
5th Prize Rs.100/-
0207 1521 3968 4975 6638 6681 7226
8256 8950 9816
6th Prize Rs.50/-
0257 1623 3140 4201 5170 6945 8419
0329 1647 3251 4234 5555 7246 8503
0403 1863 3323 4291 5674 7377 8533
0418 1997 3440 4390 5837 7648 8639
0458 2033 3644 4394 5941 7677 8712
0625 2113 3752 4462 5999 7783 8840
0768 2115 3828 4557 6103 7822 8993
0780 2249 3928 4921 6156 7882 9062
0826 2426 3973 4929 6309 7960 9229
0858 2543 3979 4943 6357 8097 9424
1091 2727 3981 5003 6599 8115
1423 2769 4113 5005 6650 8159
1427 3091 4123 5070 6760 8186
1437 3096 4167 5129 6858 8247
1605 3108 4196 5144 6915 8362

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:14/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 874851
2nd Prize Rs.7000/- 71466
3rd Prize Rs.3500/-
10186 21945 31837 32145 42921
53382 54246 87087 87515 91225
4th Prize Rs.200/-
0392 0622 0814 1482 1889 1946 5346
7637 8265 8955
5th Prize Rs.100/-
0930 2627 5684 5993 6296 6733 7402
7961 8319 8909
6th Prize Rs.50/-
0012 1341 2452 3855 5728 7272 9170
0091 1499 2510 3965 5866 7417 9230
0258 1705 2689 3982 6122 7446 9347
0489 1902 2733 4024 6249 7497 9399
0499 1916 2963 4350 6251 7567 9477
0646 1956 2981 4567 6471 7731 9500
0766 2050 3144 4592 6656 8133 9695
0802 2117 3167 4653 6855 8527 9745
0852 2136 3325 4775 6936 8589 9789
0888 2150 3479 4978 6970 8632 9829
0915 2242 3671 5262 7083 8737
1153 2256 3721 5327 7085 8768
1169 2318 3795 5458 7141 8792
1303 2395 3801 5467 7145 8961
1307 2421 3845 5607 7246 9017

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 917182
2nd Prize Rs.7000/- 74142
3rd Prize Rs.3500/-
15146 17093 25805 51858 59164
66037 75847 76188 83981 85446
4th Prize Rs.200/-
1335 1975 2090 2740 2860 4728 5770
7040 8400 9716
5th Prize Rs.100/-
4178 4318 5488 6932 7479 8230 8469
8725 9619 9650
6th Prize Rs.50/-
0257 1687 3105 4330 5967 7358 9307
0260 1726 3243 4517 6022 7394 9387
0355 1797 3484 4551 6085 7498 9507
0448 1906 3540 4572 6086 7741 9511
0488 1958 3575 4657 6170 7832 9635
0738 2050 3582 4773 6303 7985 9697
0834 2140 3706 5027 6327 8048 9711
0843 2247 3721 5061 6438 8611 9842
0951 2256 3741 5094 6525 8870 9889
0982 2572 3780 5266 6568 8889 9961
1402 2777 3813 5395 6743 9120
1405 2856 3957 5477 7172 9139
1426 2889 4024 5766 7197 9158
1483 3059 4065 5779 7222 9169
1627 3090 4099 5965 7353 9177

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:14/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 721469
2nd Prize Rs.7000/- 82671
3rd Prize Rs.3500/-
00360 25788 27058 35489 57607
62607 68388 71814 72291 86624
4th Prize Rs.200/-
0260 1482 1818 2527 3585 4353 5286
7073 9554 9578
5th Prize Rs.100/-
1717 2029 2325 4683 4929 5140 6759
6815 8300 8934
6th Prize Rs.50/-
0230 1072 2853 4398 6287 7568 9061
0283 1435 2938 4525 6289 7803 9132
0346 1486 2977 4528 6429 8124 9406
0357 1532 3107 4560 6430 8211 9494
0422 1635 3189 4674 6641 8213 9529
0488 1780 3204 5241 6690 8294 9588
0586 1921 3257 5387 6715 8359 9641
0621 1985 3493 5402 6960 8392 9753
0633 2036 3517 5412 7019 8420 9776
0641 2125 3522 5561 7024 8446 9870
0783 2469 3660 5563 7116 8498
0904 2517 3829 5636 7269 8614
1012 2650 3832 5724 7283 8657
1036 2700 4168 5780 7411 8695
1069 2760 4234 5946 7445 8724

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 523456
2nd Prize Rs.7000/- 21651
3rd Prize Rs.3500/-
04722 06858 36680 50788 51846
63227 81363 88990 97037 99857
4th Prize Rs.200/-
0620 2385 2751 6289 8531 8727 8877
9441 9566 9694
5th Prize Rs.100/-
1923 3505 4628 6060 6179 6295 6447
8852 9535 9966
6th Prize Rs.50/-
0022 1140 2645 4379 6338 7775 9284
0054 1141 3267 4406 6341 7840 9309
0094 1178 3281 4538 6413 8011 9399
0136 1327 3333 4863 6429 8018 9466
0318 1588 3356 4892 6521 8110 9596
0390 1598 3437 5191 6790 8233 9638
0492 1760 3579 5298 6965 8243 9671
0507 1862 3689 5461 7051 8498 9901
0843 1929 3994 5739 7078 8750 9986
0955 2154 4067 5848 7232 8823 9999
0997 2157 4178 5875 7497 8885
1035 2340 4182 6088 7605 9070
1039 2483 4186 6130 7678 9150
1088 2511 4227 6145 7695 9245
1102 2562 4360 6199 7719 9278

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:14/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 927601
2nd Prize Rs.7000/- 11363
3rd Prize Rs.3500/-
06317 08687 12906 21094 50419
51644 51903 55674 75078 90887
4th Prize Rs.200/-
2047 2836 4412 4493 6179 7093 7461
8160 8545 9106
5th Prize Rs.100/-
1111 1769 2166 3625 4502 6205 6432
7105 9457 9510
6th Prize Rs.50/-
0028 1301 3717 5315 6499 7581 8751
0124 1329 3726 5454 6544 7737 8757
0138 1648 3779 5562 6754 7755 8852
0194 1855 3801 5573 6756 7764 9161
0209 2109 3884 5829 6818 7822 9203
0212 2305 3913 5959 6868 7852 9295
0245 2351 3922 6033 6897 8078 9514
0343 2829 4219 6124 6970 8209 9635
0682 3072 4649 6150 6989 8237 9651
0779 3344 4687 6155 7095 8242 9658
0820 3372 4879 6355 7104 8291
0857 3379 5019 6389 7168 8311
0990 3398 5032 6449 7239 8497
1141 3627 5260 6458 7275 8726
1216 3634 5306 6484 7338 8741

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 543709
2nd Prize Rs.7000/- 83494
3rd Prize Rs.3500/-
00602 00851 20852 21159 26100
40388 40619 48946 59219 71103
4th Prize Rs.200/-
0092 0613 3596 3762 4907 5437 5575
8639 8930 9711
5th Prize Rs.100/-
0113 0319 2659 3084 3086 3224 4101
5047 8118 9570
6th Prize Rs.50/-
0138 1589 3159 4645 6190 7847 8715
0148 1671 3323 4700 6290 7973 8794
0481 1766 3390 4788 6442 8103 8878
0547 1873 3628 5154 6534 8137 8912
0582 1950 3659 5273 6554 8272 9013
0614 1958 3696 5486 6631 8382 9368
0748 2050 3759 5527 6690 8415 9474
0876 2112 3801 5563 6887 8424 9730
0910 2222 4312 5609 6968 8451 9736
0983 2479 4343 5785 6976 8468 9797
1148 2638 4382 5882 7413 8513
1249 2684 4417 5900 7477 8553
1292 2694 4504 5916 7613 8633
1401 2732 4569 5982 7629 8677
1571 2987 4600 6019 7778 8683

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:14/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 233478
2nd Prize Rs.7000/- 22217
3rd Prize Rs.3500/-
09657 09702 17408 29218 31732
34757 41869 72631 76658 80506
4th Prize Rs.200/-
2005 2486 2836 2947 3363 4844 5516
5712 7197 9733
5th Prize Rs.100/-
1854 2878 2999 3153 5791 6108 6620
6787 7426 9685
6th Prize Rs.50/-
0055 1149 2208 3244 5179 6521 8429
0073 1235 2221 3392 5197 6800 8505
0396 1441 2227 3460 5414 6877 8509
0451 1481 2301 3534 5628 6901 8561
0466 1568 2365 3622 5689 7022 8565
0511 1612 2425 3697 5724 7047 8566
0518 1728 2507 3732 5817 7151 8772
0523 1751 2612 3746 5845 7241 8836
0575 1768 2849 3851 5979 7527 9052
0676 1774 2924 3884 6125 7586 9085
0769 1919 3013 4256 6232 7660
0889 1937 3014 4263 6388 7745
0976 2125 3017 4822 6404 7823
1059 2152 3201 4929 6451 7867
1135 2207 3223 5167 6502 7917

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 435749
2nd Prize Rs.7000/- 53343
3rd Prize Rs.3500/-
32598 33572 49290 57488 71645
71851 75323 91009 91401 96976
4th Prize Rs.200/-
0703 3228 3281 5320 7445 8499 8522
8925 9452 9971
5th Prize Rs.100/-
0870 1831 3326 3431 4110 6362 7238
8069 8497 9522
6th Prize Rs.50/-
0096 0969 2286 3840 5014 7236 8997
0144 0997 2439 3845 5502 7302 9034
0157 1101 2489 3867 5707 7334 9257
0212 1146 2562 3919 5934 7447 9416
0273 1212 2729 3934 6198 7531 9419
0347 1435 2850 3999 6282 7620 9443
0376 1459 2954 4011 6430 8124 9779
0515 1510 3053 4028 6553 8244 9793
0589 1596 3065 4036 6817 8299 9864
0674 1726 3101 4262 6846 8405 9952
0685 1769 3151 4366 6865 8551
0745 1820 3567 4482 7129 8781
0855 2051 3771 4631 7170 8830
0878 2236 3774 4658 7208 8898
0905 2240 3819 4677 7227 8964

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:14/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 153926
2nd Prize Rs.7000/- 75331
3rd Prize Rs.3500/-
18610 29200 29977 31148 42586
53332 64423 75722 86519 97609
4th Prize Rs.200/-
1349 1390 1546 4096 4840 5425 6200
6531 7679 8850
5th Prize Rs.100/-
0334 0916 1590 2003 2727 4246 4709
6823 7530 7798
6th Prize Rs.50/-
0108 1294 2595 4145 5451 7232 8722
0123 1310 2639 4202 5600 7237 8832
0167 1401 2717 4242 5621 7250 8978
0202 1560 2797 4291 5709 7326 9003
0259 1597 2980 4508 5897 7683 9007
0341 1630 3149 4562 6423 8077 9251
0485 1655 3235 4750 6464 8080 9399
0508 1675 3250 4877 6482 8249 9434
0680 1696 3491 5044 6534 8250 9495
0777 1737 3553 5067 6603 8308 9906
0930 1800 3665 5237 6627 8354
0972 1943 3667 5255 6679 8540
1061 1975 3779 5277 6901 8550
1125 1977 4074 5362 6902 8557
1158 2276 4144 5396 7153 8667

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
17270 28474 39312 39913 41510
52864 63694 74839 85510 96992
4th Prize Rs.200/-
0591 1781 2945 4937 5424 6064 6955
7090 8604 9616
5th Prize Rs.100/-
0353 0868 3069 3162 4905 5732 7665
9452 9688 9860
6th Prize Rs.50/-
0027 1694 3034 4666 6425 7500 8922
0051 1782 3057 4782 6436 7549 9322
0070 1864 3111 4848 6575 7567 9529
0100 1883 3156 4851 6576 7624 9717
0103 2046 3209 4916 6608 7690 9729
0214 2052 3248 5019 6773 7761 9758
0257 2214 3327 5554 6867 7949 9806
0431 2216 3647 5599 6945 8168 9851
0848 2232 3727 5661 7066 8312 9868
1131 2254 3760 5755 7108 8335 9981
1196 2284 4130 5816 7194 8489
1225 2521 4224 6014 7197 8788
1331 2702 4360 6040 7259 8864
1363 2741 4450 6055 7292 8866
1466 2959 4646 6413 7413 8871

# వెనక్కి తగ్గని 'కోళ్లు'

≫ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. మహామండపం పెద్ద రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు భోగి మంటలు, బొమ్మల కొలువును చూసి ఆనందించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోస్తామని ఇఒ భ్రమరాంబ తెలిపారు. సంక్రమణ మహాపర్వానికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. శ్రీవారిఆలయం మహాద్వారం ముందు వేకువజామున భోగి మంటలు వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించి భక్తులనుదర్శనానికి అనుమతించారు. కృష్ణా-గుంటూరు నదితీరంలో అశ్లీలనృత్య ప్రదర్శనలు జరిగాయి. ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్‌లు చేసినట్లు సమాచారం.

# మంచిరోజులు

≫ ఉంటే ఇప్పుడు కుప్పంలో 20వేల ఇళ్లు ఇవ్వాల్సి వచ్చేదా అన్నారు. అప్పట్లో కుప్పంకు తాగునీరు తీసుకు వెళ్లి ఉంటే ఇప్పుడు తమ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఇచ్చేదా అనిచెప్పారు. అదేవిధంగా కుప్పంను రెవెన్యూ డివిజన్ చేయమని పెద్దమనిషిగా నువ్వు ముఖ్యమంత్రిని కోరడంతో రెవెన్యూడివిజన్ చేశామన్నారు. అదేవిధంగా కుప్పం మునిసిపాలిటీగా తామే ఏర్పాటు చేశామన్నారు. ఇలా తాము చేసినవి తప్ప చంద్రబాబు చేసినవి ఏమి లేవన్నారు. జిల్లాకు చంద్రబాబు భారమైపోయాడని, వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు ఓడిపోయి ఇంటికి పోవడం వచ్చే పండుగను అక్కడే జరుపుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధిలోకి వస్తున్న వంగవీటి రంగాను హత్య చేయించింది నువ్వుకాదా, పుష్కరాలలో 29 మంది చనిపోవడానికి, కందుకూరు గుంటూరులలో 11 మంది చనిపోవడానికి కారణం నువ్వు కాదా, నీపై హత్య కేసులు ఎందుకు పెట్టకూడదన్నారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే తాము ఏమి చేశామో ప్రజలకు గడప గడపకు వెళ్లి చెబుతున్నామని ఈసారికూడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయంఅనిచెప్పారు. సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, పుంగనూరు వైకాపా ఇన్‌చార్జి జింకా వెంకటాచలపతి, దృశ్య, హస్తకళల చైర్మెన్ కొండవీటి నాగబూషణం, పుంగనూరు ఎంపీపీ భాస్కరరెడ్డి, నాగరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మకరవేడుకల తొక్కిసలాటలో ఒకరి మృతి

కటక్, జనవరి 14: ఒడిశాలోని కటక్‌జిల్లాలోశనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జివద్ద భారీ సంఖ్యలోజనం గుమికూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లుపోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్‌మిశ్రా మాట్లాడుతూ ఒకమహిళ 45 ఏళ్ల అంజనా స్వైయిన్ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లోచేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో ఈసంఘటన జరిగిందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**15-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
అష్టమి మ.02-19; చిత్త మ.02-36
వర్జ్యం రా.08-12 ల 09-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారం - వర్జ్యం

**16-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
నవమి మ.01-47; స్వాతి మ.02-40
వర్జ్యం రా.08-10 ల 09-44
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** సోదరుల మధ్య మనస్పర్థలు తొలగిపోతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కళాకారులకు లాభం.

**సింహం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఆశాజనకం.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఊహించని ప్రయాణం చేస్తారు.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలు.

**మిథునం:** ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల అప్రమత్తత అవసరం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ వార్తలు వింటారు. ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి వ్యాపారులకు లాభం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ఉద్యోగం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 28న మినీ బ్రహ్మోత్సవం

## రథసప్తమిన ఒకేరోజు సప్తవాహనసేవలు

## అన్ని ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలురద్దు





**తిరుమల, జనవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై ఏడాదికొకసారి కన్యామాసంలో తొమ్మిదిరోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగడం పరిపాటి. ఇదే రీతిలో మాఘమాసంలో వచ్చే సప్తమి తిధిన సూర్యజయంతి సందర్భంగా ఒకేరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడువాహనాలపై సప్తగిరీశుడు ఊరేగి భక్తులకు దర్శనమివ్వడాన్ని "మినీబ్రహ్మోత్సవం"(రథసప్తమి)గా పిలుస్తారు.

రథసప్తమి రోజు వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్య ప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీ బ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు చేరుకోనున్నారు. ఆ రోజు అందునా శనివారం రావడంతో మరీ పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే వీలుందని టిటిడి భావిస్తోంది. ఆలయ మాఢ వీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయంనుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. 3లక్షల లడ్డూలను ముందస్తుగా తయారుచేసి నిల్వచేయనున్నారు.

**ఉదయం 5గంటలకే తొలిగా సూర్యవాహనం:**

ఏడుకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో ఉత్సవాలు వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ,ఏ దేవునికి జరగని విధంగా పచ్చనితోరణాలతో..భక్తజనులగోవిందనామ స్మరణలతో నిత్యకల్యాణం అత్యంత వైభవంగా జరుపబడుతోంది. ఇదిగాక తెల్లవారుజామున సుప్ర భాత సేవ మొదలు అర్థరాత్రి ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు ,వారోత్సవాలు ఆగమోక్తంగా అర్చకులు నిర్వహిస్తున్నారు. సూర్య జయంతిన మినీ బ్రహ్మోత్సవం రోజున తొలివాహనంగా సూర్య ప్రభ వాహనసేవతో మొదలవుతుంది. ఉదయం 5గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి సూర్యప్రభ వాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరు వాత వరుసగా గంట తేడా సమయంలో మిగిలిన ఆరువాహన సేవలు, మధ్యాహ్నం చక్రస్నానం నిర్వ హిస్తారు. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమల యప్ప స్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్ట తతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. సూర్య జయంతిన జరిగేమినీబ్రహ్మోత్సవం వాహనసేవలను వీక్షించి తరించడానికి భక్తులు సంబరపడిపోతుంటారు.

వేంకటాచలంలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే వాహనసేవల్లో ఒక్కోవాహనసేవకు ఎంతో విశిష్టత ఉంది. ఈ వాహనాలపై పలు రకాల అలంకారాల్లో కొలువుదీరే ఏడుకొండలదేవుడు తన చెంతకు వచ్చిన భక్తులను కటాక్షించి వారి కష్టాలను తొలగిస్తాడనేది కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలోనే ఒకేరోజు మినీ బ్రహ్మోత్సవాన ఏడువాహనాలపై ఏడుకొండల దేవుడు ఊరేగడం విశిష్టత. ఈ సందర్భంగా 28వ తేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు కూడా రద్దయ్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# అయ్యప్పకు ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శబరిమలలో అయ్యప్ప గుడి తెరచినప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో అయ్యప్ప మాల ధరించేభక్తుల సౌకర్యార్థం 16కాళ్ల మండపంలో అయ్యప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు నిర్వహించే వారు. అంతేకాక 16మెట్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితి. అంతేకాక ఆలయ నిర్మాణం సందర్భంగా భక్తకన్నప్ప విగ్రహం పక్కనే స్థంబాలపై అయ్యప్ప బైఠాయించి దర్శనం ఇస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అయ్యప్పను దర్శించుకుంటూ పూజలు జరుపుతారు. ఈ నేపథ్యంలో శనివారం మకర జ్యోతి దర్శనం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. కలశం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలు,పెరుగు,నెయ్యి,చందం,నాకేళ్ళ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. తరువాత చక్కగా అలంకారాలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్యాత్మిక నిలయం అన్నారు. ఇక్కడి ఆలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలకు దర్శించుకున్నట్లు ఉంటుందన్నారు. అంతేకాక అయ్యప్ప స్వామికి అక్టోబర్ నుంచి జనవరి వరకు పూజలు నిర్వహించుటకు 16కాళ్ళ మండపంలో ఏర్పాట్లు చేసామన్నారు. శనివారం మకరజ్యోతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలకు అయ్యప్ప భక్తులు వందలాది మంది పాల్గొనటం విశేషం అన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు అర్ధగిరి, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.




## ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

### వేడుకగా గోదా కల్యాణం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా శనివారం ఉదయం తిరుపతిలోని అన్నమాచార్య కళా మందిరంలో గోదా కల్యాణం వేడుకగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 250 కేంద్రాల్లో నెలరోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి(ఆండాళ్), రంగనాధస్వామి ఉత్సవర్లను కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేదపఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతంతో స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎవ్ఎసిఎఓ బాలాజీ, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రామ్ అసిస్టెంట్ కోకిల, భక్తులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## పల్లె సంప్రదాయాలు ఉట్టిపడే పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామందిరం వద్ద ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి తపోవనం స్వామిజీ వేదపండితులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ తపోవనం స్వామిజీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి, చేతుల మీదుగా భోగిమండలను వెలగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామీజీ, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ ్యయలు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వీరిని ఆలయ ఇఒ సత్యనారాయణమూర్తి దేవస్థానం పిఆర్ఓ దమోర వెంకటకృష్ణారావు అలయ అర్చకులు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి, దేవస్థానం పిఆర్ఓ దామోర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వారి సన్నిధిలో పల్లె వాతావరణ ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎడ్ల బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరినాట్లు, తాటి చెట్లు, కోడిపుంజులు, కుమ్మరినావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు కోలాటం, ఇవన్నీ చూస్తుంటే సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లోలో తిలకిస్తూ ఉంటాం కానీ విచ్చన భక్తులకు సాంప్రదాయాలను పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులకు,సిబ్బందికి, మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఎఇఒ దామోర కృష్ణారావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ, పిర్వో ఆఫీస్ పర్యవేక్షకులు పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల వేడుకల్లో చంద్రబాబు

## మంటల్లో వేసిన జిఒ నంబర్ 1 ప్రతులు

## మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు హెచ్చరిక



**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాలలో భోగిమంటల వేడుకలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా, చంద్రబాబు సొంతూరు నారావారిపల్లిలోని తన ఇంటి ఆవరణలో భోగిమంటలు వెలిగించి కుటుంబ సభ్యులతో పాటు నందమూరి కుటుంబ సభ్యులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ప్రభుత్వం అక్రమంగా విడుదల చేసిన జిఒ నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో తగులబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పుంగనూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులతో పండుగ రోజుల్లో జైల్లో వున్నారని ఆవేదన చెందారు. వచ్చే ఏడాది సంక్రాంతికి నువెక్కడ వుంటావో చూసుకో అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అందరి లెక్కలు రాస్తున్నా ఏ ఒక్కరినీ క్షమించే ప్రసక్తే లేదంటూ విరుచుకు పడ్డారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## టిటిడికి కూరగాయల లారీలు విరాళం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి టివిఎస్ సంస్థ ఏసి సౌకర్యం ఉన్న రెండు కూరగాయల లారీలను విరాళంగా అందజేశారు. భోగి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఉదయం 80లక్షల రూపాయలు విలువైన రెండు లారీలను టివిఎస్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ చెన్నైకి చెందిన సెల్వం తిరుమలకు తీసుకువచ్చారు.

ఈ లారీలకు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాత సెల్వం వాహనాల తాళాలను టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డికి అందించారు. అన్నప్రసాద కార్యకలాపాలకు కూరగాయలను తీసుకెళ్ళేందుకు ఏసితో ఉన్నఈ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. దాతలకు శ్రీవారి ఆశీస్సులు మెండూగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాల శోభ



భోగి మంటలు ప్రజ్వలనలో ఇఒతో ఆలయ వైదిక కమిటీ, సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ప్రారంభమైన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయబద్ధముగా రంగవల్లుల నడుమ గొబ్బెమ్మలను పూలతో అలంకరించి హరిదాసు కీర్తనలు, మంగళ వాయిధ్యములతో వైభవంగా భోగి మంటలు వేసి ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు ప్రదక్షిణలు చేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల కృపాకటాక్షములు అందరికి ఉండాలని ఆలయ ఈవో భక్తులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు భక్తులను పరవశింపచేశాయి. చిన్న పిల్లలకు సాయంత్రం 5 గంటలకు ఆశీర్వచనాలతో భోగిపళ్ల పోశారు. కార్యక్రమంలో శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఏఈవో పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యన్నదాన విరాళ దాతలు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే అన్నదాన పథక మునకు విజయవాడకు చెందిన అప్పారి సత్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులతోసహా ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళమును అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

## ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

### కనివిని ఎరుగని రీతిలో35 ఎడ్ల జట్లు హాజరు

**కోవూరు (నెల్లూరు),జనవరి 14 ప్రభాతవార్త** కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆధ్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్పస్వాముల వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకు ఆది, సోమ వారాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నేడు(ఆదివారం) ఉదయం సికింద్రాబాద్ నుంచి 6:40 గంటలకు బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం అర్థరాత్రి 12:30 (బుధవారం తెల్లవారు జామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైళ్ల బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్ రోడ్, సూలేహళ్లి, యాద్గిర్, రాయచూరు మంత్రాలయం, ఆధోని,గుంతకల్లు గుత్తి తాడిపత్రి కొండాపురం, ఎర్రగుంట్ల కమలాపురం, కడప రాజంపేట కోడూరు రేణిగుంట కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## చిరుధాన్యాల పంటలపై రైతులకు అవగాహన

### 2023 చిరుధాన్యాల సంవత్సరం

### వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య

**తిరుపతి,జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ పరిస్థితులను తట్టుకుని,రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగిన చిరుధాన్యాల పంటలసాగుకు రైతులు చొరవచూపాలని తిరుపతి వ్యవసాయ జిల్లా వనరులకేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య పిలుపు నిచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా, ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల నుంచి రక్షణకు కీలకపాత్ర పోషించగల చిరుధాన్యాల సాగు, వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం"గా ప్రకటించిందన్నారు. శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయ రంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులు వచ్చాయని, సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా అనేక రకాల రుగ్మతలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ వ్యాధుల నుండి తప్పించుకునేందుకు వైద్యులు, నిపుణులు ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సూచిస్తున్నారన్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి, పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వుపదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని స్వీకరించాలన్నారు. సంప్రదాయంగా వర్షాధార ప్రాంతాల్లో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర తదితర చిరుధాన్యాల సాగు ఆశాజనకంగా,అత్యవసరంగా కనిపిస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు,ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చిరుధాన్యాల ఆహారపదార్థాలను స్వీకరించాలని సూచించారు. కరువుప్రాంతాల కల్పతరువులుగా, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు, పోషకబాండాగారాలుగా, జీవనశైలి వ్యాధులకు దివ్యౌషధంగా చిరుధాన్యాలు మారాయన్నారు. ప్రస్తుతం గ్రామీణప్రాంత రైతులు కూడా చిరుధాన్యాల పంటలపై ఆసక్తిచూపుతున్నారని, ఈ పంటలు పండించే శాతం పెరగాలని వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య సూచించారు.

# భక్తులతో కిట కిట, అతిధులతో కళ కళ



**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేకుండా వెల వెల బోయిన ఆలయం శనివారం ఒక్కసారిగా రద్దీ పెరగటంతో కళ కళ లాడింది. ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిటకిట లాడింది.భోగి పండగ అయినా అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.

అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. విఐపిలకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులనితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఎటుచూసినా భక్తజనమే.**

శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం సాధారణంగానే భక్తులతో కిటకిటలాడుతుంది. రాహుకేతుదోష నివారణపూజలు, అభిషేకాలకు అధికప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది శనివారం భోగిపండగ రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిట కిట లాడింది. ఎటుచూసినా భక్తజనమే శివనామ స్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచి తండోపతండాలుగా అతిధులురావటంతో ఏర్పాట్లలో అధికారులు సిబ్బంది సతమతమయ్యారు.

**పురవీధుల్లో గౌరమ్మ దర్శనం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతు లందుకున్నారు.

# కాంగ్రెస్‌లో ఐకమత్యం కలేనా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు



కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్నవాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంతకాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది.

**తిరుమలరావు**

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధాన కారణం నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కుదరడం లేదు. రోజుకు ఒక నేత, ఒక సమస్యను లేవనెత్తుతూ పార్టీ పరువు తీస్తున్నారంటూ ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తున్నాయి. సయోధ్యగా ఉండి, పార్టీని అధికారంలోకి తేవాలన్న లక్ష్యం ఏ ఒక్క నేతలలో కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం లేకపోతే వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమే. దీంతో పార్టీలోని కింది స్థాయిలో భరోసా కల్పించేవారు ఎవరు అనదిప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నేతలు సయోధ్యగా ఉంటూ, ఏకతాటిపై నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు కనిపించవు. రాష్ట్రనేతల వ్యవహారం ప్రతిసారి అధిష్టానానికి తొలనొప్పిగా మారుతూనే ఉంది. ఏ నిర్ణయం తీసుకున్న నేతలు ఢిల్లీకి వెళ్లడం ఫిర్యాదులు చేసుకోవడం ఆనవాయితీగా మారుతూనే ఉంది. దీంతో కొన్నిసార్లు ఢిల్లీకి రావొద్దంటూ ఆదేశాలు సైతం ఇచ్చారంటూ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. కలిసికట్టుగా ఉండాలంటూ అధిష్టానంలోని అగ్రనేతలు ఆగ్రహానికి గురై ఆదేశించినా పరిస్థితులు సద్దుమణగడం లేదు. సీనియర్ నేతలు కలిసికట్టుగా ఉండాలని, కిందిస్థాయి నేతలకు భరోసా ఇచ్చి కేడర్‌ను కాపాడుకోవాలంటూ ఎన్ని రకాలుగా సూచించినా ఫలితం మాత్రం శూన్యం. అధిష్టానం ఆదేశించినప్పుడు ఓ వారం పదిరోజులు సద్దుమణిగినట్లు కనిపించడం ఆ తరువాత యధావిధిగా ఉంటున్నాయి. గత కొంత కాలంగా కాంగ్రెస్‌లో పరిస్థితులు దారుణంగా కనిపిస్తున్నాయి. ఈసారి ఏకంగా పరిస్థితులను చక్కదిద్దలేక రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌తప్పుకున్నారు. కొత్త ఇంఛార్జ్ వచ్చి కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎంతమేర ఉంటారన్నది సైతం ప్రశ్నార్థకంగా మారింది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి సీనియర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ విషయంలో ఒరిజినల్ వర్సెస్ వలస అంటూ రెండుగా చీలిపోయారు. కొంత కాలం సీనియర్ వర్సెస్ జూనియర్లు, మరికొంత కాలం ఒరిజినల్ వర్సెస్ వలస పేరుతో కాంగ్రెస్‌లో నేతల మధ్య సయోధ్య కరవైంది. నేతల మధ్య సయోధ్యలేకపోవడంతోనే తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ఓటమి పాలౌతూనే ఉన్నది. ఉపఎన్నికలలో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి



వెళ్లారు. ఒక్కొక్కరుగా నేతలు చే'జారుతూనే ఉన్నారు. ఒకవైపు నిరసనలు, మరొకవైపు నేతలు పార్టీని వదిలి వెళ్లిపోవడంఅన్ని కలిసి కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారుతూనే ఉంది. గత కొంతకాలంగా క్రితం అధిష్టానం వేసినకమిటీ వ్యవహారం కూడా రచ్చరచ్చ అయింది. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇచ్చారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ 13మంది నేతలు తమ పదవులకు రాజీనామ చేసిన సంగతి తెలిసిందే. గత రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మణికం ఠాగూర్ 2020 సెప్టెంబరు నుంచి గత కొద్ది రోజుల వరకు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఫలితం మాత్రం శూన్యం. ఇటీవల నేతల మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరును నివారించేందుకుపలు రకాలుగా ప్రయత్నాలను చేశారు. కానీ నేతల మధ్య సయోధ్య కుదిరినట్లే కుదిరి, మళ్లీ రచ్చకెక్కుతున్నారు. మరోవైపు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల విషయంలో నేతలు కలిసికట్టుగా పనిచేయాలంటూ దిశా నిర్దేశనం చేసినా, క్షేత్ర స్థాయిలో మాత్రం నేతలు దృష్టిసారించకపోవడంతో దారుణంగా ఓటమి పాలవ్వడం, డిపాజిట్ కూడా దక్కించుకునే స్థితిలో లేకపోవడం కాంగ్రెస్ దయనీయ స్థితికి అద్దం పడుతుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో పరిస్థితులు సయోధ్య కుదిరే పరిస్థితి కనిపించడంలో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌మణికం ఠాగూర్ తప్పుకున్నారు. దీంతో కొత్త ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను అధిష్టానం నియమించింది. గతవారం హైదరాబాద్ వచ్చిన ఠాక్రే సీనియర్ నేతలతో భేటి అయ్యారు. ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. నేతలు చెప్పినవి కూలంకషంగా విన్నానని, పూర్తి వివరాలు అధిష్టానానికి వివరించనున్నట్లు తెలిపారు. అయితే పలువురు సీనియర్ నేతలుమాత్రం కొత్త ఇంఛార్జ్‌తో భేటీ అయ్యేందుకు ఆసక్తి చూపలేదు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొత్త ఇంఛార్జ్ ఉన్న సమయంలో బాహాటంగా వ్యాఖ్యలుచేశారు. తాను ఓడిపోయే వారితో కూర్చునేది లేదని పేర్కొన్నారు. పలువురు నేతలు కోమటిరెడ్డితో మాట్లాడి సయోధ్య కుదిరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. మరో అడుగు ముందుకేసి తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసు చెత్తబుట్టలోకి చేరిందన్నారు. అంతేకా కుండా ఆయన పలువురు నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త ఇంఛార్జ్ మొదటిరోజు నుంచే తలనొప్పి మొదలైందని చెప్పొచ్చు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో అధిష్టానం వ్యవహరించే తీరుపై పలువురు నేతలకు మింగుడుపడటం లేదు. ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేసినా ఎందుకు కఠినంగా వ్యవహరిం చడం లేదు అంటూ ప్రశ్నించారు. మరోవైపు కలిసికట్టుగా ఉంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలంటూ అదిష్టానం నేతలు దిశానిర్దేశనం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతో పాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్న వాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంత కాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది. గతంలో వెలుగులు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయిలో ఉన్న కేడర్ సైతం పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి కొత్త ఇంఛార్జ్‌ని ఇచ్చిన అధిష్టానం, ఇంఛార్జ్ కంటే కూడా నేతల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తే ఎంతో మంచిదన్న వాదన వినిపిస్తుంది. సయోధ్య లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. పార్టీ పూర్తి స్థాయిలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది. ●

# ఎందుకీ రగడ!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

అసెంబ్లీలలో అవాంఛనీయ ఘటనలు కనిపించడం, వినిపించడం కొంతకాలం నుంచి అలవాటయిపోయినా, గత వారం తమిళ అసెంబ్లీలో జరిగిన ఘటనలు అందరిలో మరింత దిగ్భ్రాంతిని కలిగించాయి. ఔరా! అనిపించాయి. అదే గవర్నర్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం సాధారణంగా జరుగుతుంటుంది. అధికారపక్ష సభ్యులు చేసినా అదీ ఆశ్చర్యపోవలసిన అంశంకాదు. కానీ రాజ్యపాలకుడైన, చట్టసభలకు అధిపతి అయిన గవర్నర్ స్వయంగా వాకౌట్ చేయడమంటే అది అసెంబ్లీ చరిత్రలోనే అపూర్వం. గవర్నర్‌కు, పాలనా వ్యవస్థ నాయకుడైన ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఇప్పుడు చాలా రాష్ట్రాలలోనే కనిపిస్తున్నా, అసెంబ్లీ జరుగుతుండగా, అక్కడి ఘటనలకు నిరసన వ్యక్తం చేస్తూ గవర్నర్ వాకౌట్ చేయడం ఆశ్చర్యకరమనే చెప్పాలి. గవర్నర్ ఆ విధంగా తన నిరసనను ప్రకటించడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు. కానీ ఆ ఉదంతం చరిత్రలోరికార్డవుతుంది. గవర్నర్ వ్యవహారశైలినే అది ప్రశ్నిస్తుంది. అసెంబ్లీల తీరు తెన్నులకు అది ఒక మచ్చగా మిగులుతుంది. గవర్నర్ అయినా, ముఖ్యమంత్రయినా, ఇతర సభ్యులైనా తాము ఏదైనా అనే ముందు, చేసేముందు ఈ అంశాలు తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. గత సోమవారం (9, జనవరి) గవర్నర్ ఆర్.ఎస్.రవి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే తొలి ప్రసంగం చేస్తూ తనకు నచ్చినట్లుగా, అసెంబ్లీలో చదవడానికి ప్రభుత్వం ముద్రించిన ప్రతిలో లేని విషయాలు చదవడంతో తర్వాత జరిగిన గలభా ఆయన వాకౌట్ చేయడానికి దారితీసింది. అయితే అది హఠాత్తుగా జరిగిన ఘటన కాదనీ, అందుకు ప్రేరేపించిన అంశాలు మరికొన్నికూడా ఉన్నాయనీ జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతుంది. అయితే అటువంటివి ఎన్నిఉన్నా, గవర్నర్ వాకౌట్ చేయవచ్చునా? అనేదే ఇప్పుడు అందరిలో కలుగుతున్నసందేహం. బిజెపియేతర రాష్ట్రాలు, రాజ్‌భవన్‌ల మధ్య నడుస్తున్న వివాదాన్ని ఆయన పరాకాష్ఠకు తీసుకువెళ్లారనే విమర్శలు దీనితో మొదలయ్యాయి.

అసెంబ్లీలో గవర్నర్ చర్యకు నిరసనగా, 'గవర్నర్ గెటౌట్' అనే నినాదంతో మర్నాడే వీధివీధిలో పోస్టర్లు వెలిసాయి. దీనితో ప్రభుత్వం రాజ్‌భవన్ వ్యవస్థమధ్య రగిలిన చిచ్చు తారస్థాయికి చేరింది. దానికి ముందు జరిగిన ఘటనల్లో రాజ్‌భవన్ ముద్రించిన ఆహ్వాన పత్రికను ప్రధానంగా చెప్పవచ్చు. పొంగల్ (సంక్రాంతి) తమిళనాట చాలా పెద్దఎత్తున జరుపుకొనే పండుగ. ఈపండుగకు రాజ్‌భవన్ తరపున ముద్రించిన ఆహ్వాన పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నాన్ని ప్రచురించడం విస్మరించారు. పైగా దానిలో తమిళనాడు అని కాకుండా 'తమిళగం'అని ముద్రించి రాష్ట్రం పేరును మార్చివేశారు. ఇది పెద్ద ఎత్తునే చాలా మందిలో ఆగ్రహ జ్వాలలు రగిలించింది. ద్రవిడ ఉద్యమం ప్రాతిపదికగా రాజకీయం నడుపుతూఅధికారంలో పలుమార్లు కొనసాగుతున్న డిఎంకె పార్టీకి ఇది అసలే రుచించదు గనుక ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా చాలా మంది గవర్నర్ తీరుపై ముందే అభ్యంతరాలను వ్యక్తంచేశారు. నిజానికి దానికి చాలా నెలల ముందు నుండే వారిమధ్య విభేదాలు విజృంభించాయి. గవర్నర్ తాజా చర్యతో అవి మిన్నుముట్టాయి. ఈ వివాదం సంచలనం సృష్టిస్తుండగా అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. అసెంబ్లీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రభుత్వం ముద్రించి ఇచ్చినట్లుగాక తనకు నచ్చినట్లుగా చదవడంతో ఆగ్రహజ్వాలలు మరింతగా పెల్లుబికాయి. 'అసెంబ్లీ నుంచి ఎంతవేగంగా బయటకు వెళ్లిపోయారో అంత వేగంగా రాష్ట్రంనుంచి కూడా వెళ్లిపోండి' అంటూ డిఎంకె నేతలు గట్టిగా డిమాండ్ చేయడంతోపాటు చెన్నైలో ప్రతిచోటాపోస్టర్లు అతికించడంతో ఇప్పుడీ వివాదం పరాకాష్ఠకు చేరుతోంది. పుదుక్కొటై, కోయంబత్తూరు వంటి చోట్ల ఘర్షణలు కూడా చెలరేగినట్లు సమాచారం. డిఎంకె పోస్టర్లకు వ్యతిరేకంగా బిజెపి కూడా పోస్టర్లు అతికించడంతో అది 'పోస్టర్ వార్'గా కూడా మారింది. వారి పోస్టర్లను వీరు, వీరి పోస్టర్లను వారు చించివేయడంతో అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి. తమిళనాడు, ద్రవిడ అనేపదాలు వచ్చినచోట ఆయన ప్రత్యామ్నాయ పదాలు పలకడం, ద్రావిడ సిద్ధాంతకర్త పెరియార్, డిఎంకె వ్యవస్థాపకుడు అన్నాదురై, అగ్రనేత కరుణానిధి, అలాగే అంబేద్కర్ పేరును కూడా వదిలేసి, ఆ పేర్లున్న పేరాలన్నిటినీ తీసివేసి గవర్నర్ ప్రసంగం కొనసాగించడంతో అసెంబ్లీలోనే డిఎంకె సభ్యులుతమ నిరసనలు ప్రకటించారు. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి కూడాఉంది. ముందుగా గవర్నర్‌కు చూపించి, ఆయన ఆమోదించిన తర్వాతనే ప్రసంగాన్ని పుస్తకాలుగా ముద్రించిఇస్తారు. అలా తాము ముందుగా ఇచ్చిన ప్రతినే ముద్రించామనీ, అప్పుడు ఆమోదించిన గవర్నర్ఇప్పుడు వ్యతిరేకించడమేమిటని సిఎంస్టాలిన్, మిగిలిన నేతలు ప్రశ్నిస్తున్నారు. వారి వాదాన్ని అంగీకరించవలసిందే. గవర్నర్ తన అభ్యంతరాలను ముందే చెప్పి ఉండవలసింది. కానీ సభలో రచ్చకు కారణం కావడం, వాకౌట్ వరకు వెళ్లడం, తర్వాత పోస్టర్‌వార్ మొదలవడం అన్నీ అవాంఛనీయ ఘటనలే. మరో నాలుగైదు రాష్ట్రాలలో గవర్నర్- ప్రభుత్వ వివాదాలు ఉన్నా, తమిళనాట గవర్నర్ తీరు అందుకే అందరిలో మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సంప్రదాయంగా వస్తున్న విధానాలకు విరుద్ధంగాగవర్నర్ ఇష్టానుసారం అసెంబ్లీలో మాట్లాడడం ఎంతవరకు సబబు? అనేది ప్రస్తుతం జాతీయ చర్చగా మారింది. ఇటువంటివి మరింత ముదరకుండారాష్ట్రప్రభుత్వం, రాజ్‌భవన్ ఒక సయోధ్యమార్గం అనుసరించడం చాలాఅవసరం. అధినేతలు ఇలారోడ్డెక్కడాన్ని రాష్ట్రపతి సీరియస్‌గా తీసుకొని, ఇటువంటివి పునారవృతం కాకుండా చర్యలను తీసుకోవాలి. రాష్ట్రం మర్యాదను గవర్నర్ కాపాడాలి, గవర్నర్ మర్యాదను రాష్ట్ర ప్రభుత్వమూ కాపాడాలి. ●



ఆర్.ఎన్.రవి

# ప్రపంచం వద్దంటున్నా ఆగని 'ఉరి' శిక్షలు

ఇరాన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఉరిశిక్ష లేదా మరణశిక్షలను అమలు చేయడం నిలిపివేయాలని కోరుతుంటే ఇరాన్ మాత్రం తన విధానాలను కొనసాగిస్తోంది. ప్రపంచదేశాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించి, ఆక్షేపణలు అభ్యంతరాలు వ్యక్తంచేసినా లక్ష్యపెట్టని ఇరాన్ తన రక్షణ మంత్రిత్వశాఖలో అత్యున్నత స్థానంలోపనిచేసిన అధికారినే దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న అభియోగాలపై ఏకంగా ఉరిశిక్షను అమలుచేసింది. మొండిగా నిరంకుశ వైఖరితో ఇరాన్ ఈశిక్షను అమలుచేయడంతో దేశవ్యాప్తంగా ఇపుడు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఆలిరెజా అక్బరీ ఇరాన్‌లోని అత్యున్నత స్థాయి రక్షణ అధికారి ఆలీశంఖానికి అత్యంత సన్నిహితుడుగా మసలిన వ్యక్తిగాపేరుంది. దైవపరిపాలనతో నడుస్తున్న ఇరాన్‌లోని అంతర్యుద్ధంలోనే ఆలీరెజాకు మరణశిక్షను అమలుచేసారని తెలుస్తోంది. ఇరాన్‌లో బురఖాలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసనల్లో సివిల్‌పోలీస్‌దుస్తుల్లోని అధికారులు ఆమెపై దాడిచేసి హింసించడంతో మెహసాఅమిని అనేయువతి చనిపోయింది. ఆమెమృతికి నిరసనగా దేశవ్యాప్త నిరసనలను కట్టడిచేయడంలో ఇరాన్ అధికారులు విఫలం అయ్యారన్న భావన ఈ దైవపాలకుల్లోఉంది. 1979 నాటి ఇరాన్‌లో వెల్లువెత్తిన ఇస్లామిక్ విప్లవాన్ని తలపించేలా ఇటీవలికాలంలో ఈ నిరసనలుమిన్నంటాయి. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రపంచదేశాలకు ఇరాన్ తనసత్తాను చాటుకునేందుకే ఈ ఉరితీయడం ద్వారా మరణ శిక్షను అమలుచేస్తున్నట్లు తెలుస్తోంది. గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపైనే ఆలిరెజాకు ఉరిశిక్షను అమలుచేసింది. ఇరాన్‌బ్రిటన్ జాతీయునిగా అత్యున్నతస్థాయిలో ఉన్న రెజా పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఇరాన్ అనుమానాలను పెంచుకుంది. బ్రిటన్‌లో అత్యంత శక్తివంతమైన నిఘావ్యవస్థ ఎం16గా ప్రసిద్ధి పొందిన సీక్రెట్ ఏజెన్సీ సర్వీసెస్‌కు అక్బరీకీలక వ్యక్తిగా పనిచేసారని ఆధారాలు లేకుండానే ఇరాన్ అభియోగాలు నమోదుచేసింది. అక్బరీ ఎం16కి సమాచారం చేరవేసినందుకు లండన్‌లో పెద్దమొత్తం డబ్బు, అతనికి బ్రిటన్‌పౌరసత్వం ఇతరత్రా భారీఎత్తున సహాయ సహకారాలు అందినట్లు ఆరోపించింది. విదేశాలకువెళ్లేవారు పాశ్చాత్యసంబంధాలను కలిగి ఉన్న వారు గూఢచర్యం చేస్తున్నారని ఇరాన్ చాలాకాలంగా ఆరోపణలుచేస్తూనే ఉంది. తదనంతరం చర్చల్లో వారితో బేరసారాలుచేస్తూ వారినితరచూ వినియోగించుకుంటూ వస్తోంది. ప్రైవేటు మేధోమధనం గ్రూపును నిర్వహిస్తున్న అక్బరీని 2019లోనే ఇరాన్ అరెస్టు చేసింది. గూఢచర్యం, జాతీయభద్రతకు సంబంధించిన వివిధ అభియోగాలపై అతడిని అరెస్టుచేసినట్లు ఇరాన్ మీడియాలోప్రముఖంగా వార్తలురావడమేకానీ ప్రభుత్వం నుంచి ఇతిమిద్ధమైన వివరణ కానీ, స్పష్టతకానీ లేదు. సహజంగానే ఇరాన్‌లో ఈఆరోపణలున్నవారిని రహస్యంగా విచారణచేస్తారు. పౌరహక్కులసంఘాలు, నాయకులకు ఇక్కడ ఎంతమాత్రం ఆస్కారం ఉండదు. వారి న్యాయవాదులను కూడా అనుమతించరు. భౌతికంగాను, మానసిక వేధింపులద్వారా తనను పిచ్చివాడిగా మార్చారని, నాస్వేచ్ఛను విచ్ఛిన్నంచేసారని అలీరెజా అక్బరీ చేసిన విడియోఒకటి బయటకు రావడంతో మొత్తం వ్యవహారం వెలుగుచూసింది. అయినా కూడా అధికారికంగా ఇరాన్ ఎక్కడా వ్యాఖ్యలు చేయలేదు. అలీరెజాను ఉరితీయడం అనేది రాజకీయంగా ప్రేరేపిత చర్యగానే ఐక్యరాజ్యసమితివంటి అంతర్జాతీయ సంస్థలు పేర్కొన్నాయి. అక్బరీకి మాదకద్రవ్యాలు ఇచ్చారని, కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి వేలగంటలు విచారణచేసారని, అభియోగాలు ఒప్పుకోవాలని నిర్బంధంగా వేధించారని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ ప్రపంచదేశాల్లో ఉరిశిక్షను అమలుచేస్తున్న దేశాల్లో ఇరాన్ పేరుప్రముఖంగా వినిపిస్తుంది. 1984లో సోవియట్ యూనియన్ కోసం గూఢచర్యంచేసారన్న ఆరోపణలపై ఇరాన్ నావికాదళ చీఫ్ అడ్మిన్ బహరమ్ అఫ్జాలీని తొమ్మిది మంది సైనికులతోపాటు ఉరితీసింది. సెప్టెంబరులో యువతి అమ్మిని ఇరాన్ నైతికత పోలీసులు నిర్బంధించిన తర్వాత ఇస్లామిక్‌రిపబ్లిక్‌దేశంలో అశాంతినెలకొన్నదని చెప్పాలి. అదే దారిలో విదేశాలు కూడా ఇపుడు ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అశాంతికి ప్రస్తుత పాలకులే కారణమన్న వాదనను లేవనెత్తాయి. ఇరాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానాలపై అగ్రరాజ్యాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ మద్దతుతో దాడులకు సైతం తెగబడుతోందని ఇరాన్ ఆరోపిస్తోంది. 2020లో ఇరాన్ అణుశాస్త్రవేత్త హత్య ఇందుకు బీజం వేసింది. ఇజ్రాయిల్‌సహకారంతోనే అమెరికా ఈ హత్యచేసిందని ఇరాన్ ఆరోపణలుచేసింది. విదేశీ నిఘా ఏజెన్సీలు దేశంలోకి ప్రవేశించాయని ఇక్కడి నుంచే ఇరాన్‌ప్రచారం ప్రారంభించింది. ఇరానీ బ్రిటన్‌దేశస్తునిగా అత్యంత శక్తివంతమైన సీక్రెట్ అధికారిగా పేరున్న ఆలిరెజా అక్బరీని ఎలా తన దారికి తెచ్చుకోవాలో తెలియని ఇరాన్ చివరకు అతడిని తొలగించుకుంటేనే తమదేశ రహస్యాలు బయటికి పొక్కవన్న భావనతోనే ఇలా ఉరిశిక్షను అమలుచేసిందని ఇపుడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్బరీ గతంలో ఇరాన్ ఇరాక్‌మధ్య ఎనిమిదేళ్ల యుద్ధం తర్వాత 1988లో కాల్పుల విరమణ అమలును పర్యవేక్షించాడు. ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో కలిసి పనిచేసారు. సంస్కరణల వాద అధ్యక్షుడు మహ్మద్ హాయాంలో అతడు శంఖానీ ఆధ్వర్యంలో డిప్యూటీ రక్షణమంత్రిగా కూడా పనిచేసాడు. తనమాట వినని, నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించే అధికారులకు ఈ దైవపాలనలో మరణశిక్షలే ఉంటాయనడానికి అలీరెజా ఉరి ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ●



ఆలిరెజా అక్బరీ

# కష్టాల కడలి నుండి కర్షకులు గట్టెక్కేదెప్పుడు?



తండ సదానందం

జై జవాన్, జై కిసాన్ అంటూ నినదిస్తూ దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడి విధులను నిర్వర్తిస్తున్న సైనికుడు మట్టి పొత్తిళ్ల నుండి తన చెమట చుక్కలను చిందించి ఆహారాన్ని అందిస్తున్న రైతును కీర్తిస్తూ చెప్పిన లాల్ బహదూర్ శాస్త్రి నినాదం ఎప్పటికీ అజరామారం. కానీ నేటి పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు గడప దాటడం లేదు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడి సైన్యంలో చేరుదామంటే ఆ సైన్యంలోని ఖాళీలను కూడా అగ్నిపథ్ పేరిట తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకుంటున్నారు. మరోవైపు తాను పస్తులు ఉండి, వాననక, ఎండనకా, చలి అనక ఆరుగాలం శ్రమించి ఆహారాన్ని అందిస్తున్న రైతన్నను 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి రాజును చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించి గద్దెనెక్కిన తర్వాత పాలకులు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆఘమేఘాల మీద, దేశమంతా కరోనా విపత్కర పరిస్థితుల్లో మునిగితేలుతుండగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతున్నలు ఏకతాటి పైకి వచ్చి సంవత్సరం పాటు పోరాడి, 700 మందిపైగా రైతుల బలిదానాల తర్వాత ప్రభుత్వం దిగివచ్చి చట్టాల అమలును రద్దు చేసి వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించి రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని రైతులు పండించే ప్రధాన పంటలకు కనీస మద్దతుధర చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినప్పటికీ, అమలుపరచకపోగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వ నిధులు, సబ్సిడీలు, బ్యాంకుల ద్వారా అందించే అప్పులు తగ్గించబడ్డాయి. మరోవైపు ఎరువుల సబ్సిడీలు ఎత్తివేయడంతో ఎరువుల ధరల పెరుగుదల, చమురు ధరలు విపరీతంగా పెరగడం, విద్యుత్‌సబ్సిడీలు తగ్గించడంతో విత్తనాల, పురుగు మందుల, ఇతర వ్యవసాయ ఉత్పాదక ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయ సాగు ఖర్చులు బాగా పెరిగి రైతుల ఆదాయంపై ప్రభావం చూపడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటల ధరలు పడిపోవడం, వరి గోధుమలకు తప్ప మిగతా ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం లేదు. రైతులు పండించిన పంటలలో సగం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. 91శాతం వరి ఉత్పత్తిదారులు, 83శాతం గోధుమ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులప్రకారం కనీసమద్దతు ధర నిర్ణయించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. 2022 నాటికి భారతదేశంలోని రైతులందరికీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని సాక్షాత్తు ప్రధాన మంత్రి 2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో జరిగిన రైతు ర్యాలీలో హామీ ఇచ్చారు. 2022 ముగిసి 2023లోకి అడుగు పెట్టడం జరిగింది. కానీ రైతుల ఆదాయం రెట్టింపు ఏమోగాని రైతుల ఆదాయం క్షీణించడం ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలని ఆ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతూనే మరోవైపు వ్యవసాయం నిర్వీర్యం అయ్యే చర్యలు చేపడుతుండడం ఆశ్చర్యకరం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంవత్సరాలు మారుతున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినను వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం, అభివృద్ధి శూన్యం. రోజురోజుకు పెట్టుబడి వ్యయం పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు పెరిగిపోతున్నాయి. 2018-2019 సంవత్సరంలో దేశంలో సగటున ఒక్కో కుటుంబంపై 74,121 రుణభారం ఉందని కేంద్ర ప్రభుత్వం నివేదికల ద్వారా బహిర్గతం చేసింది. దీంతోపాటు రైతుల ఆత్మహత్యల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటన తర్వాత దేశంలో 28,572 మంది రైతులు ఆత్మార్పణ చేసుకున్నారు. దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చు. రైతుల ఆదాయాన్ని



రెట్టింపు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా? లేదా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసే దిశగా పయనిస్తున్నదా? ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2022-2023లో 11వ విడతలో 10కోట్ల 45లక్షల 59వేల 905మంది రైతులకు వర్తిస్తే ఈ సంవత్సరం 12వ విడతలో 8కోట్ల 42 లక్షల 14వేల 408 మంది రైతులకు మాత్రమే వర్తింపచేశారు. రెండు కోట్ల మూడు లక్షల 45వేల 497 మంది రైతులు తొలగింపబడ్డారు. ఫలితంగా 5108 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకుంటుంది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల ఆదాయం రెట్టింపు చేసే సత్వరచర్యలు చేపట్టవలసిందిపోయి గతంలో ఆర్థిక సహాయం అందే ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నుంచి రైతులను తొలగించడం ఇబ్బందికరం. 2020నుండి కరోనా సంక్షోభం ప్రజలను, రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం, అదే సమయాన కేంద్రప్రభుత్వం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతాయి అన్ననెపంతో ఎరువుల, సబ్సిడీలకుమంగళం పాడుతూ, ఎరువుల ధరలపై నియంత్రణ కోల్పోవడంతో, ఎరువుల తయారీదారులు ఇష్టానుసారం ధరలు పెంచడం వలన రైతులు భరించలేక, వ్యవసాయాన్ని వదిలిపెట్టలేక కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువుల ధరలు పెరిగినా మూడు సరుకులకు తగ్గట్టు సబ్సిడీ నిర్వహించకుండా ఎంతోకొంత నిర్ణయించి చేతులు దులుపుకుంటున్న వైనం కనిపిస్తుంది. ఎరువుల ధరలు 30 నుంచి 40 శాతం వరకు పెరిగాయి. రైతులకు కావలసిన ఎరువుల ధరలు అందుబాటులో లేకపోవడం, సరఫరాలో ఇబ్బందుల వల్ల కృత్రిమకొరతని సృష్టిస్తుండడంతో నానాటికి పెరుగుతున్న ఎరువుల ధరలను భరించలేక రైతాంగం ఆందోళన చెందుతుంది. రైతుల ఆదాయా న్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని సగానికి సగం తగ్గించివేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆహారం ఎరువుల సబ్సిడీ వ్యయాన్ని 3.7 లక్షల కోట్లకు కుదించుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో కస్టమర్ సర్వీస్ ఛార్జీలు రైతాంగం మెడకు చుట్టుకుంటున్నాయి. కస్టమర్ సర్వీస్ ఛార్జీలు చెల్లించడం లేదని వ్యవసాయ పంప్ సెట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నాయి. దీంతో మోటార్లు నడవక సాగునీరు అందక పంటలు ఎండిపోతు న్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ ఛార్జీలు పాత బకాయిలతో సహా చెల్లించలేకపోతే వచ్చే కరెంటు బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తూ మరోవైపు వివిధ ఛార్జీలతో రైతులపై అదనపు భారాలు మోపు తున్నారు. తెలంగాణలోని ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. లెక్క ప్రకారం 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలు జిల్లాల్లో ఇష్టారాజ్యంగా ఒక మండలంలో 500రూపాయలు, మరో మండలంలో ఆరువందలు, మరికొన్ని మండలాల్లో 700 చొప్పున వసూలు చేస్తున్నారు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అందమైన నినాదాలతో ప్రకటన చేస్తూ చేతల్లో మాత్రమే రైతుల జీవితాలను బలిపెట్టే విధంగా పాలకుల చర్యలు ఉండటం విచారకరం. ప్రతిరోజూ రైతుల ఆత్మహత్యలతో కూడిన వార్తలు లేని పత్రిక లేదు. కార్పొరేట్లకు అప్పనంగా 19 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకపోవడం, రైతులకు మేలు చేసే సబ్సిడీలలో భారీగా కోతలు విధించడం విడ్డూరం. కరోనా కాలంలో కూడా కార్పొరేట్ల ఆదాయం వందల రేట్లు పెరగగా, రైతుల, సామాన్య ప్రజల ఆదా యం పూర్తిగా తగ్గిపోయింది. ప్రపంచమంతటా ఆర్థిక మాంద్యం కమ్ముకొస్తున్న పరిస్థితులలో ఆహార భద్రతకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉండగా, వ్యవసాయరంగాన్ని నిర్మూలించేదిగా ప్రభుత్వాల పనితీరు ఉండటం ఇబ్బందికరం. ఆత్మహత్యల ఆర్తనాదాలతో, ఆకలి కేకలతో, ఉపాధి లేక అల్లాడుతుంటే దేశం వెలిగిపోతుంది, ప్రగతి పదంలో దూసుకుపోతోంది, ఐదు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుకోవడం హాస్యాస్పదం. అన్నదాతల ఆత్మహత్యలు, ఆక్రందనలు నిలువరించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. ●

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# కనుల పండుగగా గోదారంగనాధుని కల్యాణం



**మండపేట జనవరి 14, ప్రభాతవార్త**

మండపేట బురుగుంట చెరువు వద్ద ఉన్న శ్రీ సీతారామ క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ సీతారామ మందిరంలో భోగి పర్వదినం సందర్భంగా శ్రీ గోదారంగనాధుని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అర్చకులు మరింగంటి వరదాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మల్లిపూడి పట్టాభిరామ్ సింధూరి దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయినాధుని మందిరంలో భోగి సందర్భంగా సాయినాధునికి భోగి పండ్లు వేసారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లిపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోనసీమ ముంగిట్లో..

# సంక్రాంతి సందళ్లు..!

■ **కోనసీమ వ్యాప్తంగా ఘనంగా సంక్రాంతి సంబరాలు ..**

**సంక్రాంతి వచ్చిందంటే చాలు కనుల విందుగాకోనసీమ లో సంక్రాంతి సంబరాలు జరుగుతాయి ..ప్రత్యేక ఆకర్షణగా ప్రభల ఊరేగింపులు ఓ పక్క.. పౌరుషానికి ప్రతీకగా కోడిపందాలు మరో పక్క... సంక్రాంతి వస్తోంది అనగానే దేశ విదేశాలనుండి బంధు మిత్రుల ఆగమనం... మగువలు వేసిన ముగ్గుల సోయగాలతో కొనసీమ అద్భుతం గా కనిపింస్తుంది..భోగి మంటలు వేయడం.. భోగి పళ్ళు పోయడం ఇంకా ఎన్నెన్ని.. ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో మరెన్నో చూసొద్దాం రండి మన కొనసీమ...**

**కొత్తపేట, జనవరి 14, ప్రభాత వార్త:**

నూతనంగా ఏర్పడిన జిల్లాలలో తూర్పుగోదావరి నుండి డా.బి.ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లాగా మారి పండుగ వచ్చిందంటే కొనసీమ వెళ్ళాలి అనేదిశగా ప్రజలను ఆహ్లాదపరుస్తు ఆనందంతో కొనసీమ స్వాగతం పలుకుతోంది. హిందువుల పండుగ ఏదైనా అది కొనసీమ సంబరాలు చేయడంలో మెట్టమొదటి స్థానంగా పెరుగాంచింది. ముఖ్యంగా సంక్రాంతి పండుగను ప్రజలు కనులవిందుగా ఎంతో సంతోషంగా జరుపుకుంటారు,ప్రజలు భోగి రోజు ఉదయం తెల్లవారుజామున నిద్రలేచి తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరిస్తారు, ముందుగానే సిద్ధం చేసుకున్న ఆవుపేడతో చేసుకొన్న ఆవు పిడకలను (భోగి దండలు) గా కట్టి ఎవరి వీధిచివరవారు భోగి మంటలు వేసుకొని భోగిదండలు అగ్నికి సమర్పించడం ఆచారం, తరువాత దగ్గరలో ఉన్న కొత్తపేట, జగ్గన్నతోట లలో జరుపుకునేటటువంటి ప్రభల ఉత్సవాల కోసంఎదురు చూస్తు సంక్రాంతికి స్వాగంతం పలుకుతారు. ముందుగ, సంక్రాంతి రాగానే ఆరోజు ఉదయ ప్రత్యేకించి 11 గ్రామాలనుండి ప్రభలను సిద్ధం చేస్తారు.

గంగలకుర్రు గంగలకుర్రు అగ్రహారం ,ముక్కమల ఇరుసు మండ మెడేకుర్రు వ్యాఘ్రుశ్వరం మొసల పల్లి పెదపూడి వక్కలంక పాలగుమ్మి పుల్లేటి కుర్రు నేదునూరు గ్రామాల నుండి ప్రభలను సిద్ధం చేసి కనుమనాడు ప్రభలకు పూజలు నిర్వహించి వారి వారి గ్రామాలనుండి ప్రజలు భుజముపై పెట్టుకొని పంటలు పొలలు కౌసికి నది మీదుగా ఊరేగించి భారి జన సందోహంతో అన్ని ప్రభలను జగ్గన్నతో కు చేరుస్తారు వీటిని చూడాటానికి రెండు కనులు సరిపోవు అన్నట్టుగా కన్నులవిందుగా ఉండడం విశేషం ఈ ఉత్సవాలను చూడటం కోసం దేశ విదేశాల నుండి ప్రజలు ముందుగానే కొత్తపేట చుట్టుప్రక్కల ప్రాంతలు చేరుకుంటారు ప్రభల ఉత్సవాలలో ప్రత్యేకంగా బాణాసంచా మందు కాల్చు వీటిని చూడటానికి లక్షాలాది మంది తరలివస్తారు, సాంస్కృతిక నృత్యాల నడుమ ఎంతో అందంగా కనిపిస్తుంది కోనసీమ, సంక్రాంతి ముందుగానే వారి వారి గ్రామాలలో ముగ్గుల పోటీలు ఎడ్ల పందెములు, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆగని కోడిపందాలు నిర్వహిస్తారు ప్రజలు, అంతేకాకుండా కొనసీమ పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం ఎన్నో దేవాలయాలు ప్రజలను కనువిందు చేస్తాయి. ప్రత్యేకించి కోనసీమ రుచులు తనివితరా భుజించి ఆనందిస్తారు ప్రజలు ఈ ఆనందం వారి వారి మాటల్లోనే....

### ప్రభల ఉత్సవాలపై శకటం తయారీ



కోనసీమలో సంక్రాంతో పండగ ను అందరం ఎంతో సంతోషంగా చేసుకుంటాం కోనసీమలో జరిగే ప్రభల ఉత్సవాల మీద కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవంలో భాగంగా శకటం తయారు చేయడంపై చాలా ఆనందంగా ఉంది..

**పెద్దింటి రామం (పురోహితులు)**

### సంక్రాంతి వచ్చిందంటే ఎనలేని ఆనందం..



సంక్రాంతి పండగ వచ్చిందంటే ఇతర గ్రామలనుండి బంధువులు వస్తుంటారు బంధువులతో సరదాగా రకరకాల పిండి వంటలతో జరుపుకొనే పండగ ఈ సంక్రాంతి సంక్రాంతి వచ్చిందంటే మాకు ఎనలేని ఆనందం కలుగుతుంది.

**- కోటిపల్లి దామోదర్**
**బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు**

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

● **పల్లె సాంప్రదాయాలు ఉట్టిపడే పలు సంస్కృతి కార్యక్రమాలు** ● **గంగిరెద్దుల అలజడి, గొబ్బెమ్మ పాటలు,ఆహుతులు కేరింతలు**




**అన్నవరం జనవరి 14 (ప్రభాత వార్త) కాకినాడ జిల్లా**

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామందిరం వద్ద ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి తపోవనం స్వామీజీ, వేదపండితులు, ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, తపోవనం స్వామీజీ, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణమూర్తి, చేతుల మీదుగా భోగి మంటను వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్య దేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామీజీ, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, వీరిని ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి దేవస్థానం పిఆర్‌ఓ దామెర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామివారి సన్నిధిలో పల్లె వాతావరణం ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎడ్ల బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరి నాట్లు, తాటిచెట్లు, కోడిపుంజులు, కుమ్మరి నావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు,కోలాటం, ఇవన్నీ చూస్తుంటే సంక్రాంతి ఇక్కడే ఉన్నట్టుగా ఉందని కొనియాడారు. సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లలో తిలకిస్తూ ఉంటాం కానీ వచ్చిన భక్తులకు సాంప్రదాయాలను , పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటుచేసిన దేవస్థాన అధికారులకు, సిబ్బందికి, మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఏఈవో దామెర కృష్ణారావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ,పిర్వో ఆఫీస్ పర్యవేక్షకుడు పోల్నాటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## వెలవెలబోయిన

# బరులు..!

**నిరుత్సాహంలో నిర్వాహకులు..**

**నిలబడని ఖద్దరు హూంకరింపులు..**



**సాంప్రదాయం ముసుగులో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి హెచ్చరించినట్లే కోడిపందేల బరుల వద్ద గుండాట, కోతాట, మద్యం విక్రయాలు నయంత్రించగలిగారు.. ప్రజాప్రతినిధులు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా వారి ఖద్దరు హూంకరింపులు ఖాకీ నిబద్ధత ముందు నిలువలేకపోయాయి.. దీంతో కోనసీమ వ్యాక్తంగా కోడిపందేల బరులు వద్దకు అంతంత మాత్రంగా జనాలు రావడంతో వెలవెల బోయాయి..**

**కోనసీమ బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:**



ప్రజాప్రతినిధులు సంక్రాతి సంప్రదాయానికి అడ్డుపడొద్దూ అంటూ కోనసీమలోని ఓ మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అంతా ఏకమై పై స్థాయి నుంచి మరీ సిఫరసులు చెప్పించుకున్న పరిస్థితుల్లో చివరకు కోడిపందేలకు అనుమతులు దక్కాయి. కేవలం కోడి పందేలపై ఒకింత మినహాయింపు ఇచ్చారు కానీ కోడిపందేల ముసుగులో గుండాట, కోతాట, అశ్లీల నృత్యాలు, మద్యం విక్రయాలు ఇలా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు మాత్రం ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి నిర్ధిష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఎక్కడికక్కడే జూదాలు నిలిచిపోయాయి. కొన్ని చోట్ల ఏదోలా గుట్టుచప్పుడు కాకుండా గుండాటలు ఆడిరచాలని ప్రయత్నించిన పలువురు నిర్వాహకుల ప్రయత్నాలు బెడిసికోట్టాయి. ఆ బరుల వద్దకు పోలీసులు వచ్చి గుండాట బోర్డులను తొలగించి గట్టి వార్నింగ్ ఇచ్చిన పరిస్థితి కనిపించింది. దీంతో ఎక్కడికక్కడే గుండాటలు ఆగిపోయాయి. ఈ వ్యవహారంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా మొట్టమొదట బలయ్యేది మీరేనని ఎస్పీ తన శాఖలోని సిబ్బందికి అంతర్గతంగా హెచ్చరించినట్లు తెలుస్తోంది.. దీంతో ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు కోడిపందేలు బరుల వద్దకు ఉరుకులు పరుగులు పెట్టి గుండాట శిబిరాలను తొలగించారు.

**పనిచేయని రాజకీయ ఒత్తిళ్లు..**


అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్ కేంద్రంగా కోనసీమ ప్రజాప్రతినిధులు తాడేపల్లి స్థాయిలో ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసులు హెచ్చరికల ముందు అవేమీ నిలువలేక పోయాయి. ముఖ్యంగా జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని మార్పుచేయించలేకపోయారు. సాంప్రదాయం అంటూ చివరకు అనేక సిఫారుసల మేరకు మాత్రం కేవలం కోడిపందేలకు అవకాశం తెచ్చుకోగలిగారు. అదికూడా భోగి పండుగ 11 గంటల వరకు జిల్లాలో ఎక్కడా పందేలు ప్రారంభం కాలేదు. ఏక్షణాన పోలీసులు దాడులు చేస్తే కేసుల్లో ఇరుక్కుంటామనో తెగభయపడిపోయిన పరిస్థితి తెలిత్తింది.

**ఎస్పీకు అభినందనల వెల్లువ..**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు విచ్చలవిడిగా ప్రతీ ఏటాజరుగుతూనే ఉన్నాయి. అయితే పేరుకే కోడ పందేలు అయినా ఎక్కువగా అక్కడ గుండాట వంటి జూదాలు అడ్డూ అదుపు లేకుండా జరిగేవి. వీటికి తోడు మద్యం దుకాణాలు, మరికొన్ని చోట్ల అశ్లీల నృత్యాలు ఇలా అనేక చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు జరిగేవి. అయితే కోడిపందేలు ఎట్టిపరిస్థితుల్లోనూ జరగవని, ఎవ్వరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి హెచ్చ రించారు. చివరకు ప్రజాప్రతినిధులు అనేక ప్రయత్నాల అనంతరం కోడిపందేలకు వెసులు బాటు ఇచ్చినా.. జూదాలు అడినీయకుండా పూర్తిస్థాయిలో అడ్డుకట్టవేయ గలగడంలో పోలీసులు సక్సెస్ అయ్యారు. దీంతో పోలీస్ బాస్‌కు అన్ని వర్గాలనుంచి అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా పలుపార్టీలు ఎస్పీకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ప్రజా సంఘాలు ఎస్పీ చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. జూదాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వీటిని ఉక్కుపాదంతో అణిచివేయడంలో విజయం సాధించారంటూట ప్రశంసిస్తున్నారు.

## సోమవారం ప్రజా విజ్ఞాపన

# స్వీకరణ రద్దు : జిల్లా కలెక్టర్




**కాకినాడ జనవరి 14, ప్రభాతవార్త బ్యూరో**

కనుమ పండుగ పురస్కరించి ప్రభుత్వ శెలవు దినం అయిన కారణంగా 2023 జనవరి 16వ తేదీ సోమవారం నాడు స్పందన ప్రజా విజ్ఞాపన స్వీకరణ కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని కలెక్టర్ కోరారు.

# జోరుగా పొట్టేలు పందులు, కోడి పందాలు






7 లో


## జనవరి 16 సోమవారం స్పందన

# కార్యక్రమం రద్దు

**కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం జనవరి 14, ప్రభాతవార్త బ్యూరో**

జనవరి 16 న ప్రభుత్వ సెలవు రోజు నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల స్థాయి లో నిర్వహించవలసిన జనవరి 16న జరిగే స్పందన జరగడం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి రావద్దని స్పందన అర్జి దారులు రావద్దని కోరుతున్నాము.



## జీవో నెంబర్ 1 ను రద్దు చేయాలంటూ భోగిమంటలలో జీవో పత్రాలు

**ప్రత్తిపాడు జనవరి 14 ప్రభాత వార్త:**
మండల కేంద్రమైన ప్రత్తిపాడులో ప్రజాస్వామ్య విధానాలుకి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ ఆ జీవో కాపీలను భోగిమంటలలో వేసి తగలబెట్టడం జరిగింది. ప్రత్తిపాడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం శ్రేణులు పెద్ద సంఖ్య లో హాజరు అయ్యి జి.ఓ ప్రతులను భోగి మంటలలో వేశారు. ఈ సందర్బంగా వరుపుల రాజా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీని నియంత్రించాలనే ఆలోచన తో రాష్ట్ర ప్రభుత్వం 75 ఏళ్ల ప్రజాస్వామ్య పాలనలో దేశంలో ఎక్కడ ఎన్నడో లేనివిధంగా, జీవో నెంబర్ 1ను విడుదల చేయడం దారుణమని అన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల తరఫున పోరాటంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా రాజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు..



## రావులపాలెంలో సిఆర్సి సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**రావులపాలెం, జనవరి 14 (ప్రభాతవార్త) :**
మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియచెప్పే పండుగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానం ఉందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కులో సంక్రాంతి సందర్భంగా స్థానిక సి.ఆర్.సి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు జరగనున్న సంక్రాంతి, వేమన జయంతి ఉత్సవాలను శనివారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. భోగి మంటను వెలిగించి సంక్రాంతి సంబరాలను, ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంలో ఎన్ని పండుగలు ఉన్నా సంక్రాంతి ప్రత్యేకతే వేరని అన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉన్న తెలుగు వారు సంక్రాంతికి వారి స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సమేతంగా సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారన్నారు. అలాంటి సంక్రాంతికి అందరికీ వినోదాన్ని, ఆనందాన్ని అందిస్తూ వేడుకలు నిర్వహిస్తున్న సి.ఆర్.సి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి అధ్యక్ష కార్యదర్శులు తాడి నాగ మోహన్ రెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపిపి కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, సిఆర్సి కార్య వర్గసభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**మామిడికుదురు జనవరి14 ప్రభాతవార్త**
మామిడికుదురు మండలం లోని పెదపట్నంలంక గ్రామంలో నాబార్డు, ఎ.పి.స్కిల్ డవలప్మెంట్ వారు సంయుక్తంగా నిర్వహించిన అగ్రికల్చర్ మిషన్ ఆపరేటర్ ప్రోగ్రాం లో 35 రోజులు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో నాబార్డు ఎజిఎం స్వామి నాయుడు, స్కిల్ డవలప్మెంట్ అధికారి డి.ఎస్.డి.ఓ.లోకమాన్,శ్రీ సాయి లక్ష్మీక్వాయర్ ఇండస్ట్రీ చైర్మన్ వేగి వెంకటేశ్వరరావు,ట్రైనర్ గాలి లక్ష్మీ దుర్గ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం, దివి మంగరాజు,మొల్లేటి తలుపుల రాజా విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సిఐగా విధులకు చేరిన బాజీలాల్



**రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ 12వ ఇన్ స్పెక్టర్ గా ఆర్ఎస్. బాజీలాల్ శనివారం విధుల్లోకి చేరారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే నేరుగా తనకు 9440900764 ఫోన్ చేసి తెలియజేయవచ్చునని అన్నారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సిఐ బాజీలాల్ ను రాజవొమ్మంగి జడ్డంగి ఎస్ ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె. షరీఫ్ లు పుష్పగుచ్ఛాలని పరిచయం చేసుకోవడం జరిగింది.



## "వార్త ప్రభావం"
## "పొంచి ఉన్న ప్రమాదం"పై స్పందన

**సీతానగరం జనవరి 14 ప్రభాతవార్త**
మండలంలో బొబ్బిలంక వద్ద నిర్మించిన ఆర్చ్ గొట్టాలను శుక్రవారం తొలగించారు. గురువారం ఆర్చ్ పై నిర్మించిన గొట్టాలు వెల్డింగ్లు వదిలేసి రహదారులపై పడిపోయే ప్రమాదం ఉందంటూ వార్త పత్రికలో "పొంచిఉన్న ప్రమాదం " పేరుతో కథనం వెలువడింది. దీనిపై స్థానిక శాసనసభ్యులు ఆర్చి గొట్టాలు ప్రమాద తీవ్రతను గుర్తించి తక్షణమే వాటిని తొలగించాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ సిబ్బంది క్రేన్ల సహాయంతో యాభై అడుగుల ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న ఇనుప గొట్టాలను తొలగించి పంచాయతీ కార్యాలయానికి తరలించారు. భారీ ఇసుక లారీలు తిరుగుతూన్న సందర్భంలో గొట్టాలు ప్రయాణీకులపై పడితే పెద్ద ప్రమాదం జరిగేది ప్రమాదాన్ని ముందుగా గుర్తించి కథనం వెలువడడం, వాటిని తరలించడానికి ఎమ్మెల్యే చొరవ చూపించడంతో సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య తక్షణమే పరిష్కారమైన సందర్భంగా "వార్త"కు పలువురు ఫోన్ చేసిమరీ అభినందనలు తెలిపారు.

## వాడవాడలా భోగి మంటలు




**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..**
యువకుల ఉత్సాహం, పెద్దల సహకారంతో నెలరోజుల పాటు సేకరించిన దుంగలను, పాత కలపను ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చుకుంటూ రథం ఆకృతిని కలిగిస్తూ ఉన్న భోగి దుంగలను శనివారం తెల్లవారుజామున వెలిగించారు, సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు తయారు చేసుకున్న భోగి పిడకల దండలను మంటలలో వేసి కేరింతల కొట్టారు.గ్రామాల్లో ఉన్న ప్రతి వీధిలోను భోగి మంటలను వెలిగించారు. మండలంలోని గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, కె. పెదపూడి, పుల్లేటికుర్రు, ముక్కామల, కముజువారిలంక, చిరతపూడి, పసుపల్లి, వక్కలంక, వాకలగరువు, నందంపూడి, తొండవరం, మొసలపల్లి అంబాజీపేటలలో వీధి వీధినా భోగి మంటలను వేశారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెం శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చేసిన భోగిమంటలో స్థానిక చిన్నారులు తయారుచేసిన 30 అడుగుల భోగి పిడకల దండను మోసుకుంటూ వచ్చి భోగిమంటలో వేశారు. అలాగే ధనుర్మాసం శనివారం సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. కొలపాటివారిపాలెం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా ధనుర్మాస ముగింపు వేడుకలు

### భారీ పుష్పాలతో ఆలయ అలంకరణ
### విశేషంగా పాల్గొన్న మహిళలు





**శంఖవరం జనవరి 14 ప్రభాతవార్త**
మండలంలోని కత్తిపూడి లో ధనుర్మాసం ముగింపు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పంతం వారి మట్ట పై వేంచేసియున్న శ్రీ వేణు మాధవ స్వామి వారి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన కెలంగి నూకరాజు చేతుల మీదగా ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి భక్తులు గ్రామస్తులు హరే రామ హరే కృష్ణ అని నామాన్ని ఉచ్చరిస్తూ మహిళలతో సహా తెల్లవారుజామున గ్రామంలో లో నగర సంకీర్తన గత నెల రోజులుగా గావించారు ముగింపు సందర్భంగా గ్రామంలో గల పలు అమ్మవారి ఆలయాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు మాట్లాడుతూ ఆలయం నిర్మించిన తర్వాత ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈ ఏడాదితో 8 సంవత్సరాలపాటు నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని డిసెంబర్ 16 నుండి నెలరోజులపాటు సూర్యోదయానికి ముందే స్వామివారిని గ్రామ పురవీధుల్లో సంకీర్తన చేపట్టడం జరుగుతుందన్నారు ఈ సంకీర్తనలు చలిని సైతం లెక్కచేయకుండా మహిళలతో పాటు పిల్లలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందన్నారు ముందుగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం విశేష పూజలు నిర్వహించారు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు భోగి సందర్భంగా ఆలయ ఆవరణలో భారీ భోగిమంట ఏర్పాటు చేయడమైనది నెల రోజుల పాటు నగర సంకీర్తన లో పాల్గొన్న మహిళలు,పిల్లలకు, భక్తులకు ఆలయ చైర్మన్ కెలంగి నూకరాజు అమ్మాజీ దంపతులచే బహుమతులు అందజేశారు ముగింపు సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ గృహాల వద్ద దంపతులు హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కెలంగి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ కెలంగి పేర్రాజు, జిలకర త్రిమూర్తులు, జీలకర్ర చక్ర కామేశ్వరరావు, జీలకర్ర లక్ష్మణ్,, కోలా సూర్యనారాయణ, వీరబాబు, గాబు తమ్మయ్య, , గాబు వెంకన్న, కంద తాతీలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతు అనుబంధ రంగాల ద్వారా మరింత లబ్ధి

**సీతానగరం జనవరి 14 ప్రభాతవార్త.**
రైతు అనుబంధ రంగాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మాధవరావు అన్నారు. సీతానగరం మండలంలో సీతానగరం అర్బీకే వద్ద రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో మాధవరావు రైతులనుద్దేశించి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటలపై పూర్తిస్థాయిలో అవగాహనను కలిగి ఉండేందుకు వ్యవసాయశాఖ విఏఏల నుండీ జిల్లా స్థాయి అధికారుల వరకూ అందరూ అందుబాటులో ఉంచిందని అలాగే పంటలను పురుగుల నుంచీ కాపాడుకునేందుకు, మిత్ర పురుగులు గుర్తించేందుకు పొలంబడి కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అలాగే తగిన మోతాదులో మాత్రమే పురుగుల మందులు అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని అలా కాకుండా అవగాహన లేకుండా వాడడం వల్ల భూసారం దెబ్బతిని మానవాళికి ఇబ్బంది కలుగుతుందని అన్నారు. నకిలీల నుండీ జాగ్రత్తగా ఉండాలని విత్తనాలు, పురుగుల మందులు కొనేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో మొక్కజొన్న పంట పై గతంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయని ఆయా విత్తనాలు కొనేటప్పుడు కూడా తగుజాగ్రత్తలు, రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పంట నష్టం జరిగి సందర్భంలో కంపెనీల మీద కేసులు నమోదు చేయడానికి రసీదులు ఉపయోగపడతాయని అన్నారు . ఎక్కువ దిగుబడి పొందేందుకు పంట మార్పిడి వ్యవసాయం మంచి ఫలితాలను ఇస్తుందని సేంద్రియ ఎరువుల ద్వారా మంచి దిగుబడితోపాటు నేల కూడా సుభిక్షంగా మారుతుందని అన్నారు ఎరువుల కొరత ఎక్కడా లేదని ప్రతి ఆర్ బి కే లోను అవసరమైన మేరకు అందుబాటులో ఎరువులు ఉంచామని అన్నారు ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఆర్ బి కే లలో పంటలను నిలవ చేసుకుని గిట్టుబాటుదరకు అమ్ముకునేలా సౌలభ్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. పురుగు సోకిన సందర్భంలో తీసుకోవలసిన నివారణ చర్య లపై ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లు వాట్సాప్ నెంబర్లను రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అలాగే రైతులు సంఘాలుగా ఏర్పడి వారి అనుభవాలను ఇతర రైతుల తోటి వ్యవసాయ శాఖ సిబ్బంది తోటి పంచుకోవడం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు అవగాహన సదస్సులు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి శుక్రవారం నిర్వహించి వారి సూచనలను అవసరమైన సలహాలను తిరిగి వారిని అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాధవరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ మల్లికార్జునరావు, ఏఓ సూర్య రమేష్, విఏఏలు, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రైతు అవగాహన సదస్సులో రైతులు ఎవరూ పాల్గొనకపోవడంతో జిల్లా స్థాయి అధికారులు వారు చెప్పాల్సింది చెప్పి అవగాహనాసదస్సును తూతూ మంత్రంగా ముగించారు.

## సలహా మండలి చైర్మన్ "పడాల"కు అభినందనలు



**అనపర్తి జనవరి 13 ప్రభాతవార్త :-**
అనపర్తి సచివాలయం-5 లో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్ రెడ్డిని అగ్రికల్చర్ ఏడి డి కృష్ణ, ఇంచార్జ్ ఎమ్మార్వో శశిధర్, ఇంచార్జ్ ఎంపీడీవో నరసింహామూర్తి, అగ్రికల్చర్ ఏవో బి సురేష్, ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ కె హరీష్ అభినందనలు తెలిపారు. అనంతరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, సత్యవాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల్లో సినీ సందడి

**గండేపల్లి జనవరి 14 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగ రోజున ఉదయాన్నే భోగిమంటలు కార్యక్రమం లో సినీ సందడి నెలకొంది. గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం గ్రామ శివారులో పామాయిల్ తోటలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరంలో భాగంగా ఉదయం భోగి పండుగ, సాయంత్రం ఫ్రెండ్ లైట్ వెలుగులో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. భోగిమంట వేసేందుకు వైసిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమిబాబు ఆధ్వర్యంలో సినీ నటులు సమీర్, హేమ, శివ బాలాజీ, జ్యోతి తదితర ఆర్టిస్టులు పాల్గొని భోగిమంటను వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణం చూసి ఆనందం వ్యక్తం చేసి అక్కడే ఆ వాతావరణం లో అల్పాహారం స్వీకరించడం జరిగింది. వీరితో గ్రామంలో అనేకమంది సెల్ఫీలు తీసుకోవడంతో పాటు, భోగి పండుగను ఆనందోత్సవాల్లో గడిపారు. అదే విధంగా అక్కడకు వచ్చిన సినీ నటులు కూడా పల్లెటూరు వాతావరణం చూసి భోగిమంట, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినవి అన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బిక్కిన దేవి దుర్గ, పరిమిరాజు, వార్డు సభ్యులు మరియు, వైసీపీ నాయకులు రమేష్ యూత్ అదే విధంగా గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మురారి, పి నాయకంపల్లి గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు.



## పైలాకు జ్యోతుల నెహ్రూ పరామర్శ

**ఏలేశ్వరం జనవరి 14 (ప్రభాతవార్త):**
తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి పైల సుభాష్ చంద్ర బోస్ ను శనివారం పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రత్తిపాడు (కోర్టు) బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగత శివ ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీ ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ మాలకొండయ్య తదితరులు ఉన్నారు. ఇటీవల రాజమండ్రిలో ప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స (ఆపరేషన్) అనంతరం ఇంటికి చేరుకున్న పైల బోసును శనివారం ఏలేశ్వరంలోని తన స్వగృహంలో పరామర్శించి యాక్సిడెంట్ కి సంబంధించిన వివరాలుజ్యోతుల అడిగి తెలుసుకున్నరు. బోసు త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ముందుండి నడిపించాలని జ్యోతుల నెహ్రూ ఆకాంక్షించారు..



## వైద్యుల ఉత్తమ సేవలకు కలెక్టర్ సన్మానం

**అమలాపురం,జనవరి13,ప్రభాతవార్త:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో వినూత్న రీతిలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్య సేవలలో బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి మెరుగైన రీతిలో వైద్య సేవలు అందిస్తున్న ఐదుగురు వైద్యులను శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించి సత్కారాలు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన వైద్యులు ద్వారా పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి రోగుల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. భవిష్యత్తులో మరింతగా వైద్య వృత్తిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి,ఎం దుర్గారావు దొర అదనపు డిఎంహెచ్వో పీకే శ్రీనివాస్, సన్మాన గ్రహీతలు ఆత్రేయపురం మండలం పేరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెందిన డాక్టర్ దివ్యపావని, రాజోలు మండలం తాటిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ సి హెచ్ ఆర్ ఎన్ ఫణి కిరణ్, కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ పి నీలిమ, ఆలమూరు మండలం చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ సుమలత, ఐ పోలవరం మండలం కేశన్నకురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెందిన డాక్టర్ ఆదిత్య పవన్ తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ERRAGADDA, AT HYDERABAD (SOUTH)**
**ABR.CF.NO: 205 OF 2022**

BETWEEN:
**M/S. MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** AMEERPET BRANCH, Represented by its Foreman/Branch Manager.
...**DISPUTANT**

And

**Mrs. SAMBATHULA SUBHA & OTHERS**
...**OPPONENTS**

**01. MRS SAMBATHULA SUBHA** W/O SAMBATHULA YESUDASU, DOB: 01/06/1977, OCC: HOUSE WIFE, R/O H.NO.7-11-23/A, BALASULAPETA, INDIRA COLONY, SAMALKOT. EAST GODAVARI. ANDHRA PRADESH-533449. MOB.No: 9949229540

**2. MR SEVA SUGUNAKAR** S/O SEVA ISRAEL, DOB: 08/07/1966. W/AS: SENIOR GRADE TEACHER, EMP.CODE:0319139, GOVERNMENT PRIMARY SCHOOL, A S R R COLONY, ADDATEEGALA, EAST GODAVARI, ANDHRA PRADESH-533428., R/O H.NO.1-187, SITAPALLI CENTER MAIN ROAD, ADDATEEGALA, EAST GODAVARI, ANDHRA PRADESH-533428, MOB.No: 9441737585. PH.No:9490653379.

**03. MR CHADALAVADA HARANATH** S/O CHADALAVADA UDAYA KUMAR. DOB: 29/10/1982. W/AS: OFFICE SUB-ORDINATE, EMP.CODE: 0369397. P H C MALLAM, PEDDAPURAM MANDAL. EAST GODAVARI, ANDHRA PRADESH-533433., R/O H.NO. 11-3-40. VASTHADVEEDHI. PITHAPURAM, EAST GODAVARI, ANDHRA PRADESH-533450, MOB.No:9948326860.

**04. MR MUSINADA SRINIVASULU** S/O MUSINADA TATARAO, DOB: 22/06/1966. W/AS: SENIOR GRADE TEACHER, EMP. CODE: 9319470, GOVERNMENT PRIMARY SCHOOL, A S R R COLONY, ADDATEEGALA. EAST GODAVARI, ANDHRA PRADESH-533428., R/O D.NO.2-258, ADDATEEGALA. EAST GODAVARI, ANDHRA PRADESH-533428. MOB.No: 6302842904.

**05. MR SAMBATHULA YESUDASU** S/O SAMBATHULA CHANDRARAO. DOB: 05/10/1966, OCC: SERVICE, M N O, COMMUNITY HEALTH CENTRE. SAMALKOT. EAST GODAVARI, ANDHRA PRADESH-533440., R/O H.NO. 7-11-23A. BALASULAPETA, SAMALKOT, EAST GODAVARI, ANDHRA PRADESH-S33446. MOB.No: 9949229540.

**6. MR KANETI SATYA KAMALARAJU** S/O KANETI CHINNAAPPARAD, DOB: 30/04/1990, OCC: PROPERTY HOLDER. R/O H.NO. 1-4-23, PENSION LINE,, SAMALKOT, EAST GODAVARI, ANDHRA PRADESH-533440. MOB.No: 9491438093.

Please take notice that the above Dispute is filed against you of Rs.8,28,970-00 (Rupees: Eight Lakhs twenty eight thousand nine hundred and seventy only) and the same is Posted to 16-02-2023 for your appearance before the office of Deputy Registrar of Chit /Arbitrator, Erragadda, at Hyderabad (South) at 03.00 P.M.. If you fail to attend this office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//

**Sd/- R.CHAKRADAR,** ADVOCATE,
H.NO.6-1-295/1, PADMARAO NAGAR
SECUNDERABAD.



## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**శంఖవరం జనవరి 14 ప్రభాతవార్త**

గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు కత్తిపూడి లో గల పంచాయతీ కార్యాలయంలో శనివారం సంక్రాంతిని పురస్కరించుకుని సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరిస్తే గ్రామంలో ఇటువంటి అనారోగ్యాలు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం ఆరోగ్యంగా ఆర్థికంగా బాగుంటుందని అన్నారు మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ గౌతు నాగు లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన అందిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు పూర్ణ చంద్ర ప్రసాద్ సహకారంతో గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి గ్రామ సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కారుకొండ శ్రీనివాసరావు జూనియర్ అసిస్టెంట్ జి ఆర్ డి ఎల్ స్వామి మాదేపల్లి మహేష్ జోకా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**అమలాపురం,జనవరి14,ప్రభాతవార్త**

సాంస్కృతి,సాంప్రదాయాలకు చాటిచెప్పే సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్ని కూడళ్ళలో భోగిమంటలు వేసారు.స్థానిక ఎన్వి నగర్లో పెద్ద భోగిమంటను ప్రముఖ పారిశ్రామిక వేత్త నందెపు బాలాజీ దంపతులు ప్రారంభించారు. ముందు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.రంగుల రంగవల్లులు తో అలంకరణ మధ్య ఆప్రాంగణాన్ని అలంరించారు.హరిదాసుల కీర్తనలు,కోలాటాలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.వీటిని తిలకించేందుకు పలువురు నేతలతో బాటు ప్రజలు అదిక సంఖ్యలో తరలివచ్చారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పంతం నానాజీ

**కాకినాడ రూరల్ , జనవరి 14 (ప్రభాతవార్త):**

రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో మాదారపు సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన తాతాజీని అభినందిం చారు. జన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో రణస్థలంలో జరిగిన యువ శక్తి సభ సక్సెస్ తో వైసిపి నాయకుల్లో ముచ్చ మటలు పడుతు న్నాయని ఇంకా సంవత్సర కాలం ఉందని గాడి తప్పిన ప్రభుత్వానికి ఇది హెచ్చరిక లాంటిదని జనసేన పీఏసీ సభ్యులు కాకినాడ రూరల్



ఇన్చార్జి లు పంతం నానాజీ, శెట్టి బత్తుల రాజబాబు విమర్శించారు. అనంతరం ఈ టోర్నమెంట్ విన్నర్స్ గెలిచిన వారికి బహుమతులు అందజేశారు కెప్టెన్లు బాబ్లూ భరత్ లకు బెస్ట్ బ్యాట్స్ మెన్స్ గా రాజా, బెస్ట్ బౌలర్గాసంజు లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా దత్తు బెస్ట్ ఎనేర్జింగ్ ప్లేయర్గా ఎలమంచిలి సాయి లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రోత్సాహాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కాకినాడ రూరల్ మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తాటికాయలు వీరబాబు, జనసేన నాయకులు కాకినాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ నూకల నారాయణరావు, పుల్ల శ్రీరాములు, దాట్ల సుబ్బరాజు, బత్తుల దొరబాబు, ఇంద్ర, ఆకుల వెంకటరమణ, ముద్దన శ్రీనివాసరావు, పెంకె రామకృష్ణ,కుర్ర చంటిబాబు, పినిపే శ్రీను, ఏలేటి నాగేశ్వరరావు, రాజు తాతాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే వారి గొంతు నొక్కేందుకే జీవో నెంబర్ వన్

**అల్లవరం, జనవరి 14, ప్రభాత వార్త:**

విపక్షాల గొంతు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా జీవో నెంబర్ ఒకటి జారీ చేసిందని అల్లవరం మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు అన్నారు. భోగి పండు గను పురస్కరించుకుని జీవో నెంబర్ ఒకటి ప్రతులను



భోగి మంటల్లో వేసి తగులబెట్టారు.. టీడీపీ అధిష్టానం ఆదేశాలమేరకు ఆయా గ్రామాల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జీవో నెంబర్ ఒకటి జారీపై నిరసన తెలిపారు. మండల పరిధిలో పలు గ్రామాల్లో పాల్గొన్న సత్తిబాబురాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మొదటి జీవోను రాక్షసత్వంగా ప్రజల మీద రుద్దడానికి ఎంత వేగంగా అయితే తీసుకొచ్చారో అంతే వేగంగా దాన్నుంచి విముక్తి కలిగించాలని అవే జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి తగులబెట్టామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందికీ రాజ్యాంగం ద్వారా లభించిందని, అయితే వైసీపీ ప్రభుత్వం ఆ హక్కులను కాలరాస్తూ ఇటువంటి ఏకపక్ష జీవోలను జారీ చేసి ప్రజల గొంతును నొక్కాలని చూస్తే ఆ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. జీవో నెంబర్ ఒకటి కు వ్యతిరేకంగా భోగిమంటల ముందు నినాదాలు చేశారు.

# జోరుగా పొట్టేలు పందులు, కోడి పందాలు

**- గుండాటలు, మద్యం బెల్ట్ షాపులు - చేతులు మారుతున్న లక్షల రూపాయలు**

**కిర్లంపూడి (గండేపల్లి) జనవరి 14 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా మెట్ట ప్రాంతమైన కిర్లంపూడిలో రాజా బహుదూర్ కోటలో ..(దొరగరి తోట లో) ఈ ఏడాది వినూత్నంగా కోడి పందాలతో పాటు పోట్టెలు,పందుల పందాలు బారి స్థాయిలో నిర్వహించారు.మండలం కేంద్రమైన కిర్లంపూడి లో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడి పందాలతో పాటు పొట్టేలు,పందుల పందాలు నిర్వహణ పందాల కోసం వివిధ జిల్లాల నుండి పొట్టేలు,పందులను తీసుకు వచ్చిన పందెం రాయుళ్లు పందాలు నిర్వహించగా విజయనగరం జిల్లా ఉత్తరపల్లి, కొత్తవలస మండలం ఉత్తరపల్లి నుండి వచ్చిన గొర్రెపోట్టేలు పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. పొట్టేళ్ళు,పందులు,కోడి పందాల మాటున జోరుగా నెంబరు గుండాటలు..మద్యం విక్రయాలు..లక్షల రూపాయలు చేతులు మారుతున్నా.. అధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా నిస్సహాయంగా చోద్యం చూసారు.కిర్లంపూడి లో జూదరులకు జాతరే జాతర.. అన్నట్లుగా పందాలు







చూసేందుకు భారీగా ప్రజలు తరలి వచ్చారు. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగింది.





## దేశీయ మార్కెట్లో రొయ్యల వినియోగం పెరగాలి.!

**అల్లవరం, జనవరి 14, ప్రభాతవార్త:**

సంక్షోభంలో ఉన్న ఆక్వారంగం మళ్లీ తిరిగి పుంజుకునేందుకు మన దేశీయ ఉత్పత్తి అయిన రొయ్యలను మనం తిని ఆక్వా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆక్వా రైతు దెందుకూరి సత్యనారాయణరాజు కోరారు. దేశీయ మార్కెట్లో రొయ్యల వినియోగాన్ని పెంచేందుకు, రొయ్యలు తినడం వల్ల ఆరోగ్య ఇబ్బందులు ఉండవని తెలిపేందుకు ప్రాసెసింగ్ చేసిన 300 బాక్స్ లను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు రాజు మాట్లాడుతూ ఆక్వా రంగంపై అనేక మంది ఆధారపడి జీవిస్తున్నారని, ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోతున్న నేపథ్యంలో అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తలెత్తుతోందన్నారు. అయినా సంక్షోభం ను తట్టుకుని ఆక్వా రంగాన్నే నమ్ముకున్న రైతులు ఒకటే అభ్యర్థిస్తున్నారని, సంక్షోభం వైపుగా వెళుతున్న ఆక్వారంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. విదేశాల్లో రొయ్యల ఉత్పత్తులను ఆదేశీయులే అధికంగా తినే పరిస్థితి ఉంటుందని, కానీ మన దేశంలో కేవలం 10 శాతం లోపు మాత్రమే రొయ్యలను తింటున్నారని అన్నారు. ఇక్కడి నుంచి విదేశాలకు ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతుండగా ఇక్కడ రొయ్యలను తినేవారు చాలా తక్కువగా ఉంటున్నారని, అయితే రొయ్యలు



తినడం వల్ల అరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయన్న అపోహల వల్లను కూడా ఈ పరిస్థితి తలెత్తుతోందన్నారు. ఈ అనుమానాలను నివృత్తి చేయడం కోసం ఇటీవలే కాకినాడలో ప్రాన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారని, ఇదే అంశంపై అవగాహన కల్పించేందుకు తాను రొయ్యల పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రాసెసింగ్ చేసిన రొయ్యల డబ్బాలను మీడియా ప్రతినిధులకు, డాక్టర్లుకు, పలు శాఖల ఉద్యోగులకు సత్తిబాబురాజు అందజేశారు.

## భోగి వేడుక..!

అల్లవరం మండలం మొగళ్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన భోగి పండుగ వేడుకల్లో అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ భోగి మంటను అంటించి వేడుకలో పాల్గొన్నారు..

- అల్లవరం, (ప్రభాత వార్త)



# కోడిపందాల్లో కనిపించని ఉత్సాహం



**గుండాటలను తొలగించిన పోలీసులు. ఆగ్రహించిన అధికార పార్టీ నాయకులు...**

**అమలాపురం రూరల్ , జనవరి 14, (ప్రభాత వార్త ) :** సంక్రాంతి పండుగల మూడు రోజుల్లో కనిపించే ఉత్సాహం ఈసారి కోడి పందాల్లో ఎక్కడా కనిపించలేదు. అతి కష్టం మీద లోపాయి గారి ఒప్పందాలతో కోడి పందాలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కానీ ఆ మాటున గుండాటలు, పేకాటలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పోలీసులు తొలగించారు. దాంతో అధికార పార్టీ నాయకుల్లోనే ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇలా అయితే గ్రామాల్లో తమ మాటకు విలువ ఎక్కడుంటుందంటూ మండిపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నాయకులు తమను ఎగతాళి చేస్తున్నారంటూ రుసరుసలాడుతున్నారు. కోడి పందాలు నిర్వహించే దమ్మే మీ నాయకుల వద్ద లేనప్పుడు ఇక్కడ ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారో మీరే అర్థం చేసుకోవాలంటూ గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అధికార పార్టీ నాయకులు చెప్పుకొస్తున్నారు. కోడి పందాలకు అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదంటూ ప్రతి సంవత్సరం పోలీసులు, రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటి ఇవన్నీ సరా మాములే అన్నట్లుగా నిర్వాహకులు పందాలకు సిద్ధమయ్యేవారు. చివరి క్షణంలో పోలీసులు తగ్గడంతో యధావిధిగా బర్లు సిద్ధం చేసి కోడి పందాలు ప్రారంభించేవారు. ఆ మాటున గుండాటలు నిర్వహిస్తూ వచ్చేవారు. అయితే ఈ సంవత్సరం కూడా అదే మాదిరిగా జరుగుతాయని పందాలు నిర్వాహకులు భావించారు. కానీ సీన్ రివర్స్ అయింది. పోలీస్ ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపడంతో పందాల నిర్వహకుల నోట్లో పచ్చివెలక్కాయ పడినట్లు అయ్యింది. ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లతో కోడిపందాలకు మినహా ఏ విధమైన గుండాటలకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దాంతో అమలాపురం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మొదటి రోజు శనివారం జరిగిన కోడిపందాల్లో ఉత్సహం కనిపించలేదు. కామనగరువు, సవరప్పాలెం, పేరూరు, గున్నేపల్లి అగ్రహారం తదితర గ్రామాల్లో కేవలం కోడిపందాలు మాత్రమే నిర్వహించారు. అయితే ఆ ప్రాంతాల్లో గుండాటలు లేకపోవడంతో కోడిపందాల నిర్వాహకులతో పాటు వాటిని తిలకించేందుకు వచ్చేవారిలో కూడా జోష్ కనిపించలేదు. గుండాటలు వేసేందుకు పలువురు నిర్వాహకులు ఏర్పాట్లు చేసినప్పటికీ పోలీసులు వాటిని తొలగించారు. దాంతో నిర్వాహకులు అధికార పార్టీ నాయకులను ఆశ్రయించడంతో పోలీసుల తీరుపై వారు మండిపడ్డారు. మొదటిరోజు డీలాపడిన రెండోవరోజు అనుపతులు వస్తాయన్న ఆశతో ఇటు నిర్వాహకులు, అటు వారికి అండగా నిలుస్తున్న అధికారపార్టీ నాయకులు ఎదురు చూస్తున్నారు.

## సుబ్బారెడ్డిపై ఆరోపణలు అర్ధరహితం

**టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డికి హిందూ ధర్మంపై అపార నమ్మకం**

**టి.టి.డి వేద ప్రచార పరిషత్ సభ్యులు పి.కె.రావు..**

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి హిందూ ధర్మ శాస్త్రాలు తెలియవని మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించడం పట్ల టి.టి.డి ధర్మ ప్రచార పరిషత్ కో-ఆప్టెడ్ సభ్యులు పి.కె.రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు.ఈ మేరకు శనివారం ఆయన తన స్వగృహంలో విలేఖర్లతో మాట్లాడుతూ సుబ్బారెడ్డికి హిందూ ధర్మమన్నా , ధర్మశాస్త్రాలన్నా అపార



నమ్మకంతో పాటు ఎంతో విశ్వాసం ఉందన్నారు .ఆయన స్వగృహంలో ప్రతి రోజు సుబ్బారెడ్డి దంపతులు గోపూజ నిర్వహిస్తారని రావు వివరించారు.ఆయన నేతృత్వంలో గత నాలుగేళ్లుగా దేశ ,విదేశాల్లో సైతం టీటీడీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున హిందూ ధర్మ ప్రచార కార్య క్రమాలు చేపట్టిందని, దేశవ్యాప్తంగా గుడికో గోమాత కార్య క్రమం నిర్వహిస్తున్నారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని గిరిజన,ఎస్సీ , మత్స్యకార గ్రామాల్లో ఇప్పటికే 500 లకు పైగా ఆలయాలు నిర్మించినట్లు రావు తెలిపారు. మరో 110 కి పైగా ఆలయాల నిర్మాణ దశలో ఉన్నాయని , ఇంకా సుమారు వెయ్యి ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రపంచ శాంతి , ప్రజల ఆరోగ్యం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా యజ్ఞ, యాగాదులు టి.టి.డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని,ఎంపిక చేసిన దేవాలయాలలో వేదపారాయణ నిర్వహిస్తున్నారని, వివరించారు.శ్రీవారి వైభవోత్సవాలు,కళ్యాణోత్సవాలు , యజ్ఞ ,యాగాల్లో స్వయంగా సుబ్బారెడి దంపతులు పాల్గొంటున్నారని అంతేకాకుండా , సొంత నిధులతో అనేక యజ్ఞ యాగాదులు నిర్వహి స్తున్నారని పి.కె.రావు పేర్కొన్నారు.ఇప్పటికైనా టీ.టీ.డీ మాజీ చైర్మన్ సుధాకర్ యాదవ్ అసత్య ఆరోపణలు చేయడం తగదని రావు హితవు పలికారు.



## సాంప్రదాయ పద్ధతిలో కోడిపందాలను ప్రారంభించిన శాసనసభ్యులు

**అనపర్తి జనవరి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో కోడిపందాలను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు వారి పండుగల్లో విశిష్టమైనదని, ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ చిర్ల వీరరాఘవరెడ్డి, వీరుళ్ళమ్మ కమిటీ అధ్యక్షులు సత్తి వెంకట రామారెడ్డి, కర్ణాటక పౌల్ట్రీ ఫెడరేషన్ సెక్రటరీ సత్తి త్రినాధ్ రెడ్డి, పడాల కళ్యాణ్ రెడ్డి, మేడపాటి రామకృష్ణ, నల్లమిల్లి నాగిరెడ్డి, వీరుళ్ళమ్మ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్ కొవ్వూరి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చీకటి జీవో వన్ రద్దు చేయాలి

**కాకినాడ రూరల్, జనవరి 14 (ప్రభాతవార్త):** రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ వన్ తక్ష రద్దు చేయాలని మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు డిమాండ్ చేశారు. స్థానిక రమణయ్యపేట కాపుల రామాలయం సెంటర్ వద్ద సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంటల్లో సీఎం జగన్ ప్రవేశపెట్టిన చీకటి జీవో నెంబర్ వన్ ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అనే ప్లకార్డులతో రమణయ్యపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజా స్వేచ్ఛకు అంతరాయం గా ఉన్న ఈ చీకటి జీవోను భోగిమంటల్లో నరకాసున్ని ఏ రకంగా వధిస్తారో అదే విధంగా ఈ జీవోను కూడా భోగిమంటల్లో దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు పేరాబత్తుల రాజశేఖర్, కొల్లబత్తుల అప్పారావు, కోణాల కృష్ణ, కాకరపల్లి చలపతిరావు, కొండ వినయ్, ఎక్స్ కార్పొరేటర్ గుంటముక్కల విష్ణు చక్రం, మాజీ సర్పంచ్ బావిశెట్టి శ్రీను, ప్రసాద్, చప్పిడి వెంకటేశ్వరరావు, నూకరాజు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ పాల్గొన్నారు.



## యువజన సంఘం ఆధ్వర్యంలో... పేదలకు వస్త్రాలు పంపిణీ...

**మండపేట జనవరి 14, ప్రభాత వార్త బ్యూరో**

మండపేట యువజన సహాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి ఆరంభం భోగి పండుగను పురస్కరించుకుని మండపేట వల్లూరి వారి వీధి పెద్దనూతి వద్ద మండపేట యువజన సహాయ సంఘం ఆధ్వర్యంలో 44వ వార్షికోత్సవ వేడుకలు పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. డి వి సుబ్బరాజు(గోపి), డివిఎస్ రాజు (రమేష్)ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థల నిర్వాహకులు పంతం సూరిబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొని పేదలకు వస్త్రదానం చేశారు. తొలుత మండపేట యువజన సహాయ సంఘం సభ్యులు వారికి స్వాగతం పలికి ఆహ్వానించారు. 1200 మహిళలు,800 మంది పురుషులకు నిరుపేదలకు, అభాగ్యులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఐ ఎస్ డి సేవా సంస్థ అధినేత ఇనపకోళ్ళ సత్యనారాయణ(ఐ ఎస్ ఎన్) ఆధ్వర్యంలో వందలాది మంది కి స్వీట్స్ పంపిణీ చేశారు. మొత్తం 1350 మందికి దుప్పట్లు ,750మంది కి చీరలు పంపిణీ చేశారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా యువజన సేవా సంఘం పేరుతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సంస్థ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పేద ప్రజలు పాల్గొన్నారు.

# కోడ్డీ’ పందాలు ‘కూత’వేటు దూరంలో...

## యదేచ్ఛగా కోడిపందాలు చేతులు మారుతున్న లక్షలు

**యు.కొత్తపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త) :** కోడిపందాలు నిర్వహించినా, ఆడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవు. ఇవీ సంక్రాంతి పండుగ ముందు రోజు వరకూ అధికారుల హెచ్చరికలు. అయితే అధికారుల హెచ్చరికలు మాత్రం మండలంలో ఎక్కడ అమలు జరిగినట్టు లేదు. మండలంలోని పలు గ్రామాలలో కోడిపందాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఈ పందాల రూపంలో లక్షలు రూపాయలు చేతులు మారుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పందాలు నిర్వహిస్తే ఎలాంటి చర్యలకైనా వెనుకాడ బొమ్మని కుప్పలు తెప్పలుగా ప్రకటనలు వెలువరించిన అధికారులు వారి కార్యాలయాలకు కూతవేటు దూరంలో పందాలు జరుగుతుంటే మాత్రం చేతలుడిగి చూస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కొమరగిరి, నాగులపల్లి, కొండవరం, పొన్నాడ, ఇసుకపల్లి, కొత్తపల్లి, వాకతిప్ప, గోర్స గ్రామాలలో కోడిపందాలు జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ ఎదురుగా, అతి సమీపంలో పందాలు జరుగుతున్నాయంటే అధికారుల మీద ఎంతటి ఒత్తిడి ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా భారీ ముడుపుల భాగం లోనే అధికారులు పందాల వైపు కన్నెత్తి చూడడం లేదని బహిరంగ విమర్శలు బలంగా వినబడుతున్నాయి. ముఖ్యంగా యువత, విద్యార్థులు కోడిపందాలు, గుండాట ప్రదేశాలకు భారీగా చేరుకుంటున్నారు. ఇక గుండాట కోడిపందాల వైపు చిన్న చిన్న పనులు చేసుకునే వారు ఆకర్షితులవుతున్నారు. తమ కష్టార్జితాన్ని పందాల రూపంలో పోగొట్టుకుంటున్నారు. సంక్రాంతి పేరుతో లక్షలు మారితే చిన్న చితక కుటుంబాలు వీధిన పడతాయని కోర్టులు, ప్రభుత్వాలు పందాలు, గుండాటలను నిషేధించాయి. నిషేధాజ్ఞలు కోడికూతల మధ్య తుంగలో తొక్కారని బహిరంగ విమర్శలు. విచ్చలవిడిగా జూదం, మద్యం అమ్మకాలు కోడిపందాల వద్దే జరుగుతున్నాయి అంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు పందాల నిర్వహణను అడ్డుకుంటే ఎంతోమంది బ్రతుకులు వీధిన పడకుండా ఉంటాయి.





## సంస్కృతి, సంప్రదాయాలను తెలియజెప్పేందుకే “బొమ్మలకొలువు”

**అంబాజీపేట, జనవరి 14, ప్రభాతవార్త..** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను నేటి,రాబోయే తరాల వారికే తెలియచెప్పేందుకే బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారని పలువురు మహిళలు తెలిపారు. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని పుల్లేటికుర్రు కర్ణ భక్త సంక్షేమ సంఘ భవనంలో బెహరా సూర్యకుమారి, వడ్డాది బిందు మాధవి, చెల్లూరి శ్రీరంగ పద్మావతి, వెన్నకోట రాజు ల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పలువురిని ఆకట్టుకుంది. ఈ బొమ్మలకొలువులో 50 ఏళ్ల నాటి అపురూప కళాకృతులు ప్రదర్శించారు. సీతారాముల కళ్యాణం, ప్రముఖ దేశ నాయకులు, జూ పార్కు, గృహోపకరణ వస్తువులు, విష్ణు అవతారములు వంటి బొమ్మలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లూరి లలిత, మాచిరాజు శ్రీ బాను శేషు, కందుకూరి వల్లి, వడ్డాది ప్రభావతి, మంత్రి ప్రగడ శేషారత్నం అయ్యగారి రాజా రాణి, చిన్నారులు పాల్గొన్నారు. అంతకుముందు సంఘ భవనం ఆవరణలో భోగిమంటను వేశారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల నృత్యాలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు ఆకట్టుకున్నాయి.



# ఓసొసైటీ వైపు ఆశావాహుల చూపు..

### కొత్త వారికి ఛాన్స్ ..?

### పాత కమిటీ వైపే మొగ్గా ..?



**మండపేట జనవరి 14, ప్రభావార్త** మండపేట వల్లూరి అప్పారావు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కమిటీ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో కొత్త కమిటీ వైపు ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన కుక్కల రామారావు సొసైటీ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. నూతన కమిటీలోను చైర్మన్ బాధ్యతలు శెట్టిబలిజ సామాజిక వర్గానికి అప్పగించాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు భావిస్తున్నట్టు ఆ సామాజికవర్గం నేతల్లో ప్రచారం జరుగుతోంది. చైర్మన్ పదవిని ఆశిస్తున్న నాయకులు అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. సొసైటీ ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం జనవరి 30వ తేదీతో ముగుస్తుంది. కొత్త కమిటీని నియమించే ఆలోచన లేకపోతే పాత కమిటీనే రెన్యువల్ చేయవచ్చు. కొత్త కమిటీని నియమించాలంటే పది రోజుల ముందైనా జిల్లా సహకార అధికారి కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. ఇటీవల ఓ పనిపై శెట్టిబలిజ సామాజికవర్గం నాయకులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను కలిసినప్పుడు సొసైటీ విషయం చర్చకు వచ్చినట్టు ఆ సామాజికవర్గం నాయకులు అంటున్నారు. నిర్ణయం తీసుకునే అవకాశాన్ని ఆయన వారికే వదిలివేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో పార్టీకి చెందిన పెంకే గంగాధర్, పంపన శ్రీనివాస్‌లు చైర్మన్ గిరిని ఆశిస్తూ ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఎవరికి వారు తమ అర్హతలను తెలియజేస్తూ నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారంటున్నారు. ఈ క్రమంలో పాత కమిటీనే కొనసాగిస్తారో? కొత్త వారికి అవకాశం కల్పిస్తారో వేచిచూడాల్సి ఉంది. కాగా మండపేట శెట్టిబలిజ సంఘానికి వీరిరువురూ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లుగా సేవలు అందిస్తున్నారు. సొసైటీ ప్రెసిడెంట్ రేసులో కూడా వీరిద్దరూ పోటీ పడడంతో ఆ సామాజిక వర్గీయులు ఎవరి వైపు మొగ్గు చూపాలో తెలియక తర్జన భర్జన పడుతున్నారు. శెట్టి బలిజ కమిటీ పదవీ కాలం మరో మూడు నెలల్లో ముగియనుంది. కొత్త కమిటీకి పంపన శ్రీను అధ్యక్షునిగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సొసైటీ చైర్మన్ విషయంలోనూ ఇరువురి మధ్య గట్టి పోటీ నెలకొన్నట్టు తెలుస్తోంది. పంచాయితీ అధినాయకుడు దృష్టికి వెళ్లడంతో ఆయన మీద పెట్టుకోకుండా మీరే తేల్చుకుని రండని సున్నితంగా చెప్పి పంపినట్టు సమాచారం.

## ద్వారపూడి ఆలయంలో.. సంక్రాంతి సంబరాలు



**మండపేట జనవరి 14, ప్రభాత వార్త బ్యూరో**

ఆంధ్ర శబరిమలై గా గుర్తింపు పొందిన మండపేట మండలం ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి విచ్చేసి స్వామివార్లను దర్శించుకుని ఇరుముడులు సమర్పిస్తున్నారు ఈ నేపథ్యంలో మకర సంక్రాంతి నాడు ఇక్కడ జ్యోతి దర్శనం నిర్వహిస్తారు ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు ఎల్ కనకరాజు ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం కొంతమురు కు చెందిన శ్రీ బాలరాజ రాజేశ్వరి కూచిపూడి నృత్యలయం ఆధ్వర్యంలో కళాకారులు చేసిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. హేమాద్రి బద్రినాధ్ నేతృత్వంలో ఈ కూచిపూడి నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఎస్ ఎల్ కనకరాజు, ద్వార పూడి ప్రముఖులు ములకల సత్యకుమార్,అడబాల బాబ్జీ, పోతుల రాంబాబు, తోంటా సత్తిబాబు భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





























## భోగి మంటల్లో నేతల పోటోలు దగ్ధం

**అమలాపురం,జనవరి14,ప్రభాతవార్త** భోగి పండుగ సందర్భంగా అమలాపురం లోని భోగిమంటలో కొందరు నేతల ఫొటోలను దగ్ధం చేసి జనసేన నాయకులు తమ నిరశనను వ్యక్తం చేశారు. రాష్ట్రానికి,రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటూ తాము ఈ చర్యలకు పూనుకున్నట్లు వారు తెలిపారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు అయ్యుండి ప్రజలకు ప్రజా సంక్షేమం కోసం పనిచేయకుండా కేవలం దుర్భాషలాడటమే తమ శాఖలు గా కొందరు మంత్రులు వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు.తిట్టడమే శాఖలగా భావిస్తున్న మంత్రుల ఫోటోలను భోగిమంటలో వేసి దగ్ధం చేస్తున్నట్లు జనసైనికులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు దంగేటి శ్రీహరి,తూము రమేష్,కరీముల్లా బాబా, ముత్యాల భూషణం,నల్లా శ్రీనివాసరావు,సంగినీడి గణేష్,నామన నానాజీ పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



## భోగి అంటే కొత్త ఆలోచనలకు నాంది

### సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** పాత ఆలోచనలు భోగి మంటల్లో వేసి.. కొత్త ఆలోచనలకు నాంది పలకడం ఈ పండుగ ఉద్దేశమని, మనలోని ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్దామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరం ఘనంగా జరుపుకుంటామని.. హైదరాబాద్‌లో కూడా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. శనివారం కెబిఆర్ పార్కు వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత సంప్రదాయంగా భోగి కార్యక్రమంలో పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నుంచి భారత్ జాగృతిగా రూపాంతరం చెందాక మొదటి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పల్లె వాతావరణాన్ని నగరానికి తీసుకొచ్చిన హైదరాబాద్ జాగృతి వారిని అభినందించారు. ఈ సందర్భంగా హరిదాసులు, ఇతర కళాకారులను కవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిదాసులు, గంగిరెద్దులు తదితర కళారూపాలతోపాటు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పే పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఒక్క పాజిటివ్ కేసు మాత్రమే నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,449పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,35,966 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,293మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు నమోదైంది.

## యాసంగిలో ఇప్పటికే రెట్టింపైన సాగు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనకు సంబంధించి సాధారణ సాగు విస్తీర్ణం 47.85 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 28.56 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి సాగైన పంట విస్తీర్ణంతో పోలిస్తే ఈసారి రెట్టింపు కావడం విశేషం. గత ఏడాది ఇప్పటికి అన్ని పంటలూ కలిపి కేవలం 14.81 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగైంది. సీజను ప్రారంభంలో అకాల వర్షాలు, వానాకాలం పంటల దిగుబడులకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వంటి కారణాలతో యాసంగి సీజను ప్రారంభమైనప్పటి నుండి గత రెండు వారాల వరకూ నెమ్మదించగా, తదుపరి వేగం పుంజుకొంది.

## చైనా మాంజా గొంతుకు తగిలి చిన్నారికి తీవ్రగాయం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 14, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి తన కూతురు కీర్తి(6)తో కలిసి వెళుతుండగా చైనా మాంజా ఆమె గొంతుకు తగిలి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కమలానగర్‌కు చెందిన వినయ్‌కుమార్ కూతురుతో కలసి నాగోల్ బ్రిడ్జిపై నుండి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రిడ్జిపైన విద్యుత్ స్తంభానికి తట్టుకొని ఉన్న పతంగి మాంజా (దారం) బాలిక కీర్తి గొంతుకు బలంగా తగిలింది. ఈ క్రమంలో కీర్తి గొంతు కోసుకుపోయింది. తీవ్ర గాయాలపాలైన ఆ బాలికను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి ప్రథమ చికిత్స చేయించి తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రికి తరలించారు. కీర్తికి ఎలాంటి ప్రాణా పాయం లేదని ప్రస్తుతం ఐసీయూలో ఉందని వైద్యులు తెలిపారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరిస్తుంది!

### బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

### ఇల్లెందు నియోజకవర్గం నుంచి 50వేల మంది జన సమీకరణ

### పండుగను వదిలి పనిచేస్తున్నాం.. బహిరంగ సభ పండుగలా ఉండాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల క్రితం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పలు పథకాలు తీసుకొచ్చి ఆచరిస్తుంటే.. ఆ పథకాలకే పేర్లు మార్చి దేశంలోని పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిజయోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఉద్యమకారులతో పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పుడు జాతీయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం కాకుండా జాతీయ స్థాయిలో మనమే కీలక భూమిక పోషించే పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందన్నారు. కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి అద్భుత పథకాలను ఇప్పుడు దేశంలో పేర్లు మార్చి వాటిని అనుసరిస్తున్నారని తెలిపారు. చెప్పింది చేశాం. అన్ని సకాలంలో ఇచ్చామన్నారు. ఖమ్మంలో జరగబోయేది గొప్ప బహిరంగ సభ అని సంక్రాంతి పండుగ, వ్యవసాయ పనులు, క్రికెట్ మ్యాచ్‌లు ఉన్నా వాటిని వదిలి అందరం పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. 18న జరిగేది నిజమైన పండుగని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే 50 వేల మందికి తక్కువ లేకుండా జనసమీకరణ చేసుకోవాలని, ఎక్కువ ఉన్నా పర్వాలేదని, తక్కువ ఉండొద్దన్నారు. మన సత్తా, బలం, బలగం, ఢిల్లీదాక చాటి చెప్పాలన్నారు. పార్టీ తల్లిలాంటిదని, ఒకరిద్దరు పార్టీలో ఉంటూ పార్టీ నష్టం చేయాలని చూస్తే తల్లికి ద్రోహం చేసినట్టేనని హరీష్‌రావు అన్నారు. నాయకుడు లక్ష్యానికి పనిచేయాలని, పార్టీ ఇచ్చిన పని చేసినప్పుడే నాయకుని లక్షణాలు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, డిపాజిట్ కూడా రాదని, ఎవరైనా బీజేపీ గురించి ఆలోచిస్తే నట్టేట మునుగుతారని అన్నారు. బొగ్గు బావుల అమ్మకానికి పెట్టిన బీజేపీకి మద్దతిస్తారా అని ప్రశ్నించారు. రాంగుండంలో ప్రధాని చెప్పిన తార్వత నాలగు గనులను అమ్ముకున్నారని విమర్శించారు. రైళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ సంస్థలు, ఎల్ఐసీ లాంటివి కూడా ప్రవేటు పరం చేస్తున్నారని తెలిపారు. సింగరేని బచావో.. బీజేపీ హటావో నినాదంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీలోకి పోతామంటే ఆత్మహత్య చేసుకోవడమేనని స్పష్టం చేశారు. సీపీఐ, సీపీఎంలు కలిసి వస్తున్నాయని వారితో కలిసి రాష్ట్రంలో అన్ని స్థానాలు గెలవచ్చని తెలిపారు. బహిరంగ సభకు వచ్చే నాయకులు ఎవరూ కార్లలో రావొద్దని, కార్యకర్తలతో వారి వచ్చే వాహనాల్లోనే రావాలని సూచించారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసి కావలసినన్ని నిధులు మంజూరీ చేయనున్నట్లు ప్రకటించారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**బొగ్గుట్ట బంగారు గుట్టగా తయారైంది : పువ్వాడ**

బొగ్గుట్ట ఎనిమిదేళ్ల కాలంలో బంగారు గుట్టగా తయారైందని, దానికి కారకులు కేసీఆరేనని రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, నియోజకవర్గంలోని 138 పంచాయతీలకు ఒక్కొక్క దానికి రూ.10 లక్షలు ముఖ్యమంత్రి అదనపు నిధులు మంజూరీ చేశారని గుర్తు చేశారు. మీ ఎమ్మెల్యే పట్టుపట్టి నిధులు తీసుకొస్తున్నారని, కొందరు పార్టీ అవకాశం ఇస్తే తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యమ స్ఫూర్తితో 2023లో చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు. బహిరంగ సభ ఒక గుర్తింపుగా మిగిలిపోవాలని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలన్నారు. బయటి పార్టీ నాయకులు, కార్యకర్తలు అవసరం లేదని, మన పార్టీ వారే ఎక్కువ అవుతారన్నారు.

**ప్రజా అవసరాలు తీర్చగల నాయకత్వం కావాలి : తుమ్మల**

దేశంలో అనేక రాజకీయ పరిణామాలు ఏర్పడుతు న్నాయని, ప్రజల అవసరాలు తీర్చగల నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశ రాజకీయ చరిత్ర మలుపు తిప్పే పరిస్థితి వస్తుందని అన్నారు. దేశ ప్రజలు మనవైపే చూస్తున్నారని తుమ్మల తెలిపారు. ఇల్లెందు అభివృద్ధికి ఎంతో చేశామని, అనుగుణంగా ప్రజాస్పందన చూడాలన్నారు. అధినేతకు అండగా పనిచేయాలని తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ ఆంగోత్ బింధు, రాయల శేషగిరిరావు, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు మున్సిపాలిటీ, టేకులపల్లి, ఇల్లెందు మండలం, బయ్యారం, గార్ల, కామేపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సోషల్ మీడియా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందని ఫీజురీయింబర్స్‌మెంట్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో స్కాలర్‌షిప్‌లు, ఫీ రీయింబర్స్‌మెంట్ సొమ్ము అందక సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో 5 వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి మైనార్టీ విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. సంక్షేమ విద్యార్థులకు సంబంధించి గత రెండేళ్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల నిమిత్తం 2,900 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సంక్షేమ శాఖలకు చెందిన అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటితో పాటు, ఈ ప్రసుత్త 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంత వరకూ ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. 2020-21 నుండి ఇప్పటి వరకూ ఈ బకాయిలు దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించేందుకు అవసరమైన నిధులను వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించకపోవడంతో ప్రతీ ఏటా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్లలో కోత పెడుతుండడంతో ఏటా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెరిగి పోతున్నాయి. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిళ్ల తెస్తున్నాయి. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుబాటులో ఉండడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. అయినా ఈ శాఖల్లో కూడా కోట్లాది రూపాయల మేర

**రూ.5 వేల కోట్లు దాటిన బకాయిలు**

**మూడేళ్లుగా విడుదల కాని నిధులు**

**యేటా పెరుగుతున్న బకాయిలు**

**సంక్షేమ విద్యార్థులపై కళాశాలల ఒత్తిళ్లు**

బకాయిలు ఉంటున్నాయి. కానీ వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మాత్రం మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో వాటి వసూలు కోసం సంబంధిత కళాశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫీజు చెల్లించకపోతే పరీక్షలకు హాజరు కానీయమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని బెదిరింపు ధోరణులకు పలు కళాశాల యాజమాన్యాలు పాల్పడుతుండడంతో విద్యార్థులు చదువులపై దృష్టి కేంద్రీకరించ లేకపోతున్నారు. మరోపక్క చదువులు పూర్తి అయి రెండేళ్ల అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము విడుదల కాక పోవడంతో, వారికి కళాశాల యాజమాన్యాలు సర్టిఫి.కెట్లు ఇవ్వక, పైచదువులకు వెళ్లలేక పలువురు సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు గిన్నెలు, చెంబులు తాకట్టు పెట్టి బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారు. ఈ విధంగా తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అది మరింత భారంగా తయారైంది.

# ఇక బాస్మతి రైస్‌కు నాణ్యతా ప్రమాణాలు

**ఫిర్యాదులపై కేంద్రం నోటిఫికేషన్**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** బాస్మతి బియ్యానికి కేంద్రం నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది. ఇక నుండి వీటిని అమలు చేయడం తప్పనిసరి కానుంది. వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు బాస్మతి బియ్యానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది. ఈ ప్రమాణాలు ఈ ఏడాది అగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. దీనికి సంబంధించిఫుడ్ సేఫ్టీ అథారిటీ తాజాగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వినియోగదారులకు నాణ్యమైన బాస్మతీ బియ్యం అందించేందుకు వీలుగా నియంత్రణ ప్రమాణాలు రూపొందించినట్లు సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వెల్లడించింది.

ఒరిజినల్ బాస్మతి రకాలుగా బ్రౌన్ బాస్మతి బియ్య., మర పట్టించిన బాస్మతీ బియ్యం, మర పట్టించిన పారా బాయిల్డ్ బియ్యంను నోటిఫికేషన్‌లో పేర్కొంది. నాణ్యతా ప్రమాణాల ప్రకారం బాస్మతీ బియ్యానికి ఎలాంటి కృత్రిమ రంగులు, పాలిష్ పట్టినట్లు కనిపించేందుకు వాడే రసాయనాలు, కృత్రిమ పరిమళాలు వినియోగించ రాదని స్పష్టం చేసింది. అలాగే బాస్మతి బియ్యం గింజ 7 మిల్లీ మీటర్ల కంటే పొడవు ఉండాలని, వండిన తర్వాత అది సగటున 12 మిల్లీ మీటర్లకు పెరగాలని పేర్కొంది. మర పట్టించిన బాస్మతి బియ్యపు గింజ పొడవు 6.61 మిల్లీ మీటర్లు ఉండి, ఉడికించిన తరువాత 12 మిల్లీ మీటర్ల కంటే పొడవు పెరగాలని నిర్దేశించింది. అంతేకాకుండా బాస్మతి బియ్యంలో తేమ, అమైలోజ్, యూరిక్ యాసిడ్ శాతం, సగం విరిగిపోయిన బియ్యం, నాన్ బాస్మతి రకాలు తదితర అంశాలను కూడా ఈ తాజా ప్రమాణాల్లో పొందుపరిచింది. ఈ ప్రమాణాల ప్రకారం ఇక నుండి వ్యాపారులు బాస్మతీ బియ్యానిన విక్రయించాల్సి ఉంటుంది.

## కొనసాగుతున్న చలి తీవ్రత

### 3 నుంచి 5 డిగ్రీల మేర పడిపోయిన ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లని గాలులతో రాష్ట్రంలో తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పల్లె,పట్టణాల్లో పొద్దుపోయే వరకు చలి వీడటం లేదు. మధ్యాహ్నం ఎండ కాస్తున్నా వణుకు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బయటకు రావాలంటే జనం గజగజ వణికిపోతున్నారు. వేకువ జామున రహదారులపై మంచుకురుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల మేర తగ్గనున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఈ జిల్లాల్లో చలిగాలులు మరింత పెరగనున్నాయని హెచ్చరించింది. ఈశాన్య దిశ నుంచి గాలులు గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 10.5 డిగ్రీలు,మెదక్‌లో 12.4 డిగ్రీలు,రామగుండం 14.8 డిగ్రీలు, హాకీంపేట, నల్లగొండ, హన్మకొండలో 15.8 డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## విద్య విషయంలో సర్కారు విధానం ఏమిటి?

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోతే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటాని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ప్రశ్నించారు. రూ.5300కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వకుండా చదువు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెటక్లు ఇవ్వకుంటే వారి భవిష్యత్తు ఏమిటన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం పేదలకు విద్యను దూరం చేయడమేనా అంటూప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న ఫీజు రీయంబర్‌మెంట్ పథకాన్ని నీరు కారుస్తున్నారన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అని పెట్టుకుని ఖమ్మంలో సభ పెడుతున్న కెసిఆర్ పేదల విద్య గురించి, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల గురించి ఏమి చెప్తారన్నారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకాయిలు ఉండ టం అంటే ఈ సర్కారుకు అసలు విద్య పట్ల చిత్తశుద్ధి ఉందా అంటూ ప్రశ్నించారు. తెలంగాణలో చేస్తున్న విద్యావిధానమే బిఆర్ఎస్ పెట్టి దేశమంతా అమలుచేస్తారా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులకు ప్రభుత్వంపై పోరాటం చేయడం పెద్దకష్టం కాదన్నారు.

## వారంలో గురుకుల నోటిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్షేమ గురుకులాల్లోని ఖాళీల భర్తీకి వచ్చే వారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు కసరత్తును పూర్తి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ శాఖల గురుకులాల్లో ఖాళీలను గుర్తించిన ఆయా శాఖల అధికారులు మొత్తంగా 9,096 పోస్టులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించారు. వాటికి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. తదుపరి అదనంగా 33 బిసి గురుకుల పాఠశాలు, 15 గురుకుల డిగ్రీ కళాశాలలు మంజూరు కావడంతో వాటికిగాను మరో 2,591 పోస్టులను కేటాయించింది. ఈ పోస్టులకు కూడా ఇటీవల ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మొత్తంగా ఈ 11,687 పోస్టుల భర్తీకిగాను సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్‌కు ఇచ్చేందుకు రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తోంది.

# మాదకద్రవ్యాలకు కేరాఫ్‌గా మారుతున్న శివారు పారిశ్రామికవాడలు



**కెమిస్టులు డ్రగ్స్ ఉత్పత్తిదారులుగా మారుతున్న వైనం**

**రసాయన డ్రగ్స్ మొదలుకొని, కల్తీ కల్లు తయారీకి వాడే అల్ర్పాజోలం, డైజోఫాం వరకు అన్నీ ఇక్కడే ఉత్పత్తి**

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలో గల పారిశ్రామికవాడలు రసా యన మాదక ద్రవ్యాలతో పాటు కల్తీ కల్తీ తయారీకి వాడే అల్ర్పాజోలం ఉ త్పత్తికి కేరాఫ్‌గా మారుతున్నాయి. శివార్లలోని ఘట్‌కేసర్‌లో గల పారిశ్రామికవాడలో కోటి రూపాయల విలువచేసే కెమికల్ డ్రగ్స్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు ఇటీవలే పట్టుకోవడం తెలిసిందే. ఈ ఘటనలో నిర్వాహకులు అరెస్టవ్వగా ఇందులో కెమిస్టులు (ఔషధాల తయారీ పరిశ్రమలో ఔషధాల రూపక ల్పనలో కీలకంగా వ్యవహరించే చిన్నపాటి శాస్త్రవేత్తలు) వుండడం సంచలనం రేపింది. అంతకు ముందు ఇదే తరహాలో మెదక్‌లోని జిన్నారంలో ఎఫిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ రకం మాదకద్రవ్యాలు తయారవుతుండగా డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ఇక్కడ వంద కోట్ల రూపాయల డ్రగ్స్‌ను పట్టుకోవడం సంచలనం రేపింది. ర సాయన డ్రగ్స్ తయారీ విషయం అలావుంచితే కల్తీ కల్లు తయారీకి అవసరం అయ్యే అల్ర్పాజోలం, డైజోఫాంలు కూడా పారిశ్రామికవాడలోని కొన్నిచోట్ల తయారవుతు ండడం విశేషం. శివార్లలోని పారిశ్రామికవాడల్లో రట్టవుతున్న డ్రగ్స్ తయారీపై సర్కారీ విభాగాలకు కనీస సమాచారం లేక పోవడం చెప్పుకోదగ్గ అంశం.

మాదకద్రవ్యాలు అంటే గంజాయి, కొకైన్, ఓపియం, ఎల్ఎస్‌డి, హెరాయిన్, వంటివే అని అందరికి తెలిసిందే. అయితే వీటి తయారీ, రవాణా కష్టంగా మారడంతో కొందరు నేరగాళ్లు రసాయన డ్రగ్స్ వైపు మళ్లారు. వీటినే సింథటిక్ డ్రగ్స్‌గా పిలుస్తుంటారు. చాటుమాటుగా పారిశ్రామిక వాడల్లో మూతపడ్డ పరిశ్రమలలో వీటిని త యారు చేస్తుండడం గమనార్హం. ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్, ఎండిఎంఎ వంటి ఘాటైన, గంటల తరబడి మనిషిని నిషాలో వుంచగల డ్రగ్స్ ఇక్కడ తయారవుతుం టాయి. సాధారణంగా గంజాయి, ఓపియం (నల్లమందు) దేశంలోనే అనేకచోట్ల లభిస్తుంది. గంజాయి పంట గురించి తెలిసిందే. ఈ పంట నుంచి నాణ్యమైన సరుకును వేరుచేసి, దాన్ని మరింత నాణ్యతగా మారిస్తే తయారయ్యేది నల్లమందు. ఈ నల్లమందులో ఇంకొంత ఘాటైనది హెరాయిన్‌గా చెప్పాలి. దీంతో పాటు గసగసాల నుం చి హెరాయిన్ తయారు చేస్తుంటటారు. ఇదే సమయంలో కొకైన్, ఎల్ఎస్‌డి వంటివి కూడా వున్నా ఇవి ఇక్కడ లభించవు. ఇవన్నీ విదేశాల నుంచి రావాల్సిందే. ఇవి కూడా నాణ్యమైన గంజాయి, గసగసాల పంటల నుంచి తయారయ్యేవే. ఇవి కూడా మన దేశంలో సాగులో లేవని చెప్పాలి. అయితే గడచిన కొన్నేళ్లుగా డ్రగ్స్ మాఫి యాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడంతో కొకైన్, ఎల్ఎస్‌డి, హెరాయిన్ వంటివి గతంలో లభించినంతగా లభించడం లేదని చెప్పాలి. అయితే గంజా యి సరఫరా మాత్రం ఆగడం లేదు. ఇదే క్రమంలో కొన్ని పారిశ్రామికవాడల్లో కొందరు చిన్నపాటి శాస్త్రవేత్తలు ఇంకొందరు ఫార్మసిస్టులతో కలిసి ఎపిడ్రిన్, కెటమైన్, మె ఫిడ్రిన్ వంటి డ్రగ్స్‌ను తయారు చేయసాగారు. కొన్ని రకాల జబ్బులకు వాడే కొన్ని రసాయనాలను కలిపితే తయారయ్యేవే ఈ మూడు రకాల మాదకద్రవ్యాలుగా చెప్పాలి. ఉదాహరణకు నిద్రపోవడానికి వాడే ఒక రకం మాత్రలు అధికమొత్తంలో వాడితే ప్రమాదం, ఈ మాత్రల్లో కొన్ని రకాల రసాయనాలు కలిపితే కొత్తరకం మాదక ద్రవ్యం తయారవుతుంది. ఈ క్రమంలో తయారవుతున్నవే ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ వంటి మాదకద్రవ్యాలుగా చెప్పాలి. వీటి తయారీని కేంద్రం చాలా కాలం క్రిత మే నిషేధించింది. అయినప్పటికీ కొందరు చిన్నపాటి సైంటిస్టులు, ఫార్మసిస్టులు కలిసి వీటిని అక్రమంగా తయారు చేస్తూ యువతను మత్తులో జోగేలా చేయసాగారు. ఈ రకం మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల మొదట్లో కొంత హుషారుగా, మత్తుగా అనిపించినా ఆ తరువాత నీరసంగా మారిపోతుంటారు. దీర్ఘకాలంలో దీర్ఘకాలం లో అనేకరకాల జబ్బులకు గురవుతారు. చివరగా వున్నట్లుండి మరణాలు కూడా సంభవిస్తుం టాయి. కొకైన్, ఓపియం, హెరాయిన్‌తో పోలిస్తే రసాయన డ్రగ్స్ ధరలు కొంత తక్కువగానే వుండడం వల్ల కొందరు బానిసలుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**మూతపడ్డ పరిశ్రమలే సింథటిక్ డ్రగ్స్ తయారీ కేంద్రాలు**

ఇక రసాయన డ్రగ్స్‌తోపాటు కల్తీ కల్లు తయారీకి వాడే రసాయనాల తయారీకి పెద్ద కార్ఖానాలు కావాల్సిన అవసరం లేదు. శివార్లలోని పారిశ్రామికవాడల్లో మూతపడ్డ పరిశ్రమలు, ఎవరికి అనుమానం రాకుండా వుండే ప్రాంతాలు స్థావరాలుగా వుంటున్నాయి. ఈ కార్ఖానాలకు ఎలాంటి బోర్డులు వుండవు. ఆఖరుకు ఇక్కడ ఓ పరిశ్రమ వుందనే విషయం కూడా ఎవరికి తెలియదు. ఏదో ఓ చిన్నపాటి పరిశ్రమ పనిచేస్తుంది..అంటే చేస్తుంది... అనేలా వుంటుంది వ్యవహారం. పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఈ పరిశ్రమల్లో అంతా గుట్టుగా సాగిపోతుంటుంది. ఎవరికి అనుమానం రాకుండా రహస్యంగా ఔషధాల్లో వాడే రసాయనాలను దిగుమతి చేసుకుని, వాటిని మరింత రహస్యంగా మూడో కంటికి తెలియకుండా నిషిద్ధ సింథటిక్ డ్రగ్స్, కల్తీ కల్లుకు కావాల్సిన రసాయనాలను తయారు చేస్తున్నారు. వీటిని తయారు చేశాకా దేశ వ్యాప్తంగా అన్ని నగరాలతో పాటు ఆఖరుకు విదేశాలకు కూడా పలురకాల పేర్లతో ఎగుమతులు చేస్తున్నారు. తక్కువ ధరలతో తయారవుతున్న ఈ రసాయన డ్రగ్స్ వ ల్ల కొందరు స్మగ్లర్లు మన్యం పులి సినిమాలో విలన్ తరహాలో స్వల్ప వ్యవధిలో కుబేరులవుతున్నారు. అయితే వీరి వల్ల ఎందరో జీవితాలు నాశనం అవుతున్నాయి. ఈ తరహా పరిశ్రమలపై సర్కారీ విభాగాల నిఘా కొరవడడం శోచనీయంగా చెప్పాలి. జిన్నారం, ఘట్‌కేసర్ ఘటనల నేపథ్యంలో ఈ తరహా పరిశ్రమలపై ఆయా ప్రాం తాల పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వుంది.



## కుర్రాళ్ల మతిపోగొట్టేలా ఒయ్యారం..

ప్రముఖ హీరోయిన్ కృతిసనన్... సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో 'నేనొక్కడినే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యిది.. ఆ తర్వాత కొద్దిగా సినిమాలుచేసి బాలీవుకు ఒకింతమకాం మార్చింది. అక్కడ ఈ భామ ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వస్తోంది. కాగా ఈఏడాది కూడ ఆదిపురుష్‌తో కలిసి మూడునాలుగు సినిమాలుచేస్తోంది..ఈ మూవీస్ త్వరలో బాక్సాఫీసు వద్ద సందడిచేయనున్నాయి.. ఈ భామ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ వస్తోంది.. తాజా గా షేర్‌చేసిన అమ్మడి ఫొటోలు తెగవైరల్‌అవుతున్నాయి.. క్లీవేజ్‌షోతో రొమాంటిక్‌గా కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తోంది.. తన అందచందాలతో మతిపోగొడుతోంది అంటూ నెటిజన్లు కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగాచూస్తే ప్రభాస్‌తో ఆదిపురుష్ సినిమాలో నటించింది. ఇందులో ఆమె సీతాదేవి పాత్రలో కన్పించనుంది..

# ఈ విజయంలో సమష్టి కృషి

## 'వాల్తేరు వీరయ్య' మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో మెగాస్టార్ చిరంజీవి

మంచి కంటెంట్ ఇస్తే ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తారని 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం మరోసారి నిరూ పించిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు.. ఈ విజయం వెనుక సమష్టికృషి ఉందన్నారు.. మెగాస్టార్ చిరంజీవి, రవితేజ దర్శకుడు బాబీ మోస్ట్ అవైటెడ్ మూవీ వాల్తేరు వీరయ్య.. సంక్రాంతి కానుకగా ఈనెల13న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచలన విజయం సాధించిది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. ఈ సందర్భంగా మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ ఘనంగా నిర్వహించింది.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అందరితో



కలిసి సమష్టి కృషిచేస్తూ బ్లాక్‌బస్టర్ అయి తీరుతుందనే నమ్మకంతో పనిచేశామన్నారు.. మేం ఏదైతే అనుకు న్నామో అది నెరవేరిన తర్వాత ఒక్కసారిగా మాటలు కొరవడి పోయాయన్నారు. ఈ సమయంలో మేం మాట్లాడటం ఆపేసి ప్రేక్షకులు చెబితే వినాలను మరస్ఫూర్తిగా అన్పిస్తోంద న్నారు. ప్రేక్షకుల స్పందనే మా ఇందనం అన్నారు అదే మమ్మల్ని ముం దుకు నడిపిస్తుందన్నారు.. ఒక సినిమాఅద్భుతంగా వస్తుం దంటే దానికి కారణం ఆ సినిమాకు పనిచేసే కార్మికులు, వాల్తేరు వీరయ్య విజయం సినిమాకు పనిచేసిన కార్మికులది అని అన్నారు. ఇందులో పనిచేసినఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. రవితేజ, బాబీ, దేవిశ్రీ నిర్మాతలు రవి, నవీన్ మిగతా



నటీనటులు ఇలాంటి అద్భుతమైన టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. వాల్తేరు వీరయ్య విజయం సమష్టి కృషి అన్నారు.సినిమా ఇంతగ్రాండ్‌గా చేయటం మైత్రీ మూవీ మేకర్స్ వలనే సాధ్యమైందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు దొరకటం నా అదృష్టం అన్నారు. వారితో మళ్లీ కలిసి పనిచేయాలని ఉందన్నారు. దర్శ కుడు బాబీ ఈ కథను అద్భుతంగా మలిచారన్నారు. అను భవంతో ఏదైనాసూచన చెబితే.. దాన్ని ఒక సవాల్‌గా తీసుకుని ఎక్స్ ట్రార్డినరీ వర్క్‌చేశాడని అన్నారు. ఇది అందమైన స్క్రీన్‌ప్లే, యంగ్ స్టర్స్ దీన్ని ఒక కేస్ స్టడీలా చూడాలని అన్నారు. బాబీ సినిమా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు సరిగా నిద్రపోలే దన్నారు. సినిమానుచాలా ప్లానింగ్‌తో పర్ఫెక్ట్‌గా తీశాడని అన్నారు. అందుకే నిర్మాతలకు ఎలాంటి భారం లేకుండా సజావుగా సాగిందన్నారు. రవితేజ మాట్లాడుతూ, ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈచిత్రం తప్పకుండా బ్లాక్‌బస్టర్ సాధిస్తుందని చెప్పా నని, ఆ నమ్మకం ఇవాళ నిజమైంద న్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంక్రాంతి మీదే అందరికీ థాంక్స్ అని అన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు ' మా చిరంజీవిని మాకు ఇచ్చావ్ అన్నా' అని అన్నారని అన్నారు.. ఒక అభిమాని అయిన దర్శకుడికి ఇంత కంటే గొప్ప సక్సెస్ ఏంకావాలి అన్నారు. చాలా గర్వంగా అన్పించిందన్నారు. చిరంజీవిగారికి కోట్లలో అభిమానుల్లో ఉన్నాను.. వాళ్ల రూపంలో నేను వచ్చాను.. ఆసినిమాచేసే ప్రయాణంలో ఒక దర్శకుడిగా నాకు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఆయన ఇచ్చిన ఫ్రీడమ్, ప్రేమ, భరోసా వల్లే ఈచిత్రం ఇంత అందంగా వచ్చిందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్‌కు నా కృతజ్ఞతలుఅని అన్నారు.నవీన్ యెర్నేని మాట్లా డుతూ, ఈచిత్రంతో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టామ న్నారు. ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్అంటే చిరంజీవి గారి కెరీర్ బెస్ట్ మూవీని చాలా పెద్ద మార్జిన్‌తో కొట్టబోతుంది అన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.. వై.రవిశంకర్ మాట్లాడుతూ, పూనకాలు లోడింగ్ అని ఏ ముహూర్తాన పెట్టామో కానీ ఇపుడు ఎక్కడ చూసినా వీరయ్య పూనాలే పూనకాలు అన్నారు. సంగీతానికి మంచి

## దీ వాక్సిన్ వార్



దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కశ్మీర్ ఫైల్స్ చిత్రంతో సంచలనం సృష్టించారు.. ఈచిత్రం బారీ బ్లాక్‌బస్టర్ విజయం సాధించిచటంతో పాటు విమర్శకుల ప్రశంసలుపొందింది.. ఆస్కార్ 2023 కోసం షార్ట్ లిస్ట్ అయ్యింది.. ప్రస్తుతం వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది వాక్సిన్ వార్ చిత్రాన్ని డైరెక్టుచేస్తున్నారు.. ఈచిత్రం కోవిడ్-19, దేశంలోని వాక్సిన్ డ్రిల్స్ నేపథ్యంలో ఉండబోతోంది.. ఐయామ్ బుద్ద ప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషీ ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తు న్నారు.. ఈసినిమా చివరి షెడ్యూల్ లోకి అడుగుపెట్టింది.. భారత దేశం అంతటా చిత్రీకరించిన తర్వాత, ది వాక్సిన్ వార్ చివరి బ్యాటిల్ కోసం హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది.. కాంతార ఫేమ్ సప్తమి గౌడ ఈ పాన్‌ఇండియా చిత్రంలో చేరారు.. హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌లో ఆమె జాయిన్ అయ్యిది.. ఈచిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ తదితరులు నటిస్తున్నారు.. ది కశ్మీర్ ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రి తో కలిసి పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాకిక్సన్ వార్ ను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఆగస్టు 15న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, బోజ్‌పురి, బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దే , అస్సామీ భాషలతోపాటు 19 భాషల్లో విడుదల కానుంది.

## గోపీచంద్, శ్రీవాస్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'రామబాణం'

మ్యాచో హీరో గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ కాంబినేషన్,.. లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్స్‌ను అందించారు. ఇపుడు మూడోసారి హ్యాట్రిక్ కొట్టేందుకు ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లోటీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. ఇందులో హీరో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. జగపతిబాబు అన్నయ్యగా, ఖుష్భూ వదినగా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ సినిమాగా ఇది రాబోతోంది ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం ముగింపు దశలో



ఉన్నాయి. సంక్రాంతి శుభవేళ పేరును రామబాణంగా ప్రకటిస్తూ యూనిట్ ప్రచారం చిత్రాన్ని విడుదల చేసింది.. యువరత్న నందమూరి బాలకృష్ణ నిర్వహిస్తున్న అన్‌స్టాపబుల్‌కార్యక్రమం విజయవంతగా ప్రేక్షకాదరణ పొందుతోందన్న విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలోనే యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, గోపీచంద్‌లు పాల్గొన్న సందర్భంలో అది కూడ వెండితెరపై శ్రీరాముడు పాత్రను సమున్నత రీతిలో అద్వితీయగా పోషించిన యువరత్న బాలకృష్ణగారి ద్వారా ఈచిత్రం పేరును రామబాణంగా ప్రకటించటం తమకెంతో ఆనందాన్నికల్గించిందని దర్శకుడు శ్రీవాస్, నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల తెలిపారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది.. ఈచిత్రంలో సరికొత్త గోపీచంద్‌ను చూడబో తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.. ఈఏడాది వేసవి కానుకగా ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు..

## యాక్షన్ థ్రిల్లర్ 'ఘోస్ట్' గీతాలు

కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్ కుమార్ హీరోగా హై ఓల్టేజ్‌యాక్షన్‌థ్రిల్లర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రం ఘోస్ట్.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ కతన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు.. న్యూఇయర్ సందర్భంగా టీం అద్భుతంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. వింటేజ్ శివరాజ్ కుమార్ స్టిల్‌తో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ లుక్ ఘోస్ట్ చిత్రంలో కీలమైన ఫ్లాష్‌బ్యాక్‌లో రానుంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఘోస్ట్‌సెకండ్ షెడ్యూల్ ఇటీవల మైసూర్ లోపూర్తి చేసుకుంది.. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులోవేసిన మరో భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది.. ఈ షెడ్యూల్‌లో ఇంట్రడక్షన్, క్లైమాక్స్ సన్నివేశాలతో పాటూ నాలుగు యాక్షన్ సీక్వెన్స్‌లను షూట్ చేయనున్నారు.. దీంతో ఫిబ్రవరిలోనే షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవు తుంది. ప్రముఖ ఆడియో కంపెనీ ఆనంద్ ఆడియో ఘోస్ట్ మ్యూ జిక్ రైట్స్‌ను దక్కించుకుంది.. అన్ని భాషల ఆడియో హక్కులను ఆనంద్ ఆడియో సొంతం చేసు కుంది.ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ప్రశాంత్ నారాయణ్, అచ్యుత్‌కుమార్, దత్తన్న, అవినాష్ ఇతర ప్రధాన పాత్రల్లో కన్పిస్తారు. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సందేశ్ నాగరాజ్ ఈచిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.







## 'దర్శకేంద్రుడు' చే 'అలా నిన్ను చేరి' ఫస్ట్‌లుక్

ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.. ఇలాంటి కథలకు అటు యూత్‌తోపాటు ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. అదే బాటలో రాబోతున్న కొత్త సినిమా అలా నిన్నుచేరి... విజన్ మూవీమేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమాతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు



ప్రమోషన్స్ చేపడుతున్న యూనిట్.తాజాగా సంక్రాంతి కానుకగా దర్శకేంద్రుడు కె.రాఘవేం ద్రరావు చేతులమీదుగా ఈసినిమా ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ లాంచ్ చేసిన అనంతరం యూనిట్‌కు ఆయన ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. లీడ్ క్యారెక్టర్ పోషిస్తున్న పాయల్, హెబ్బా పటేల్, దినేష్ తేజ్ మధ్య భావోద్వేగాలను చూడొచ్చు.. హీరో దినేష్ తేజ్ రెండు డిఫరెంట్ గెటప్స్‌లో కన్పించి ఆకట్టుకున్నారు. అతనితో హెబ్బాప టేల్ , పాయల్ రాధాకృష్ణ రొమాంటిక్ రిలేషన్ హైలెట్ చేస్తూ ఈవీడియో కట్ చేశారు. సుభాష్ ఆనంద్ తన ఆకర్షణీయమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు.ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా నేటితరం ఆడియెన్స్ కోరుకునే అన్ని అంశాలతో రాబోతున్న ఈసినిమా రిలీజ్ డేట్, ఇతర వివరాలను త్వరలో ప్రకటించ నున్నారు.

## ధనుష్ 'సార్' సెకండ్ సాంగ్ డేట్ ఫిక్స్



వెర్సటైల్ యాక్టర్ ధనుష్ హీరోగా యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడి యోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థల పై నిర్మితం అవుతున్న ప్రతిష్టాత్మక మూవీ సార్.. ద్వి భాషా చిత్రంగా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న సార్‌లో ధనుష్ ఒక పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్ రిలీజ్ అయ్యింది.. తమిళ్‌లో ఈ మూవీ వాతి టైటిల్‌తో రిలీజ్ కానుంది.. రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌సాంగ్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 17న ఈ మూవీ నుంచి బంజారా అనే పల్లవితో సాగే సెండ్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..తెలుగు, తమిళ భాషల్లో ఫిబ్రవరి 17న విడుదల చేయనున్నారు.

## గెటప్ శ్రీను 'రాజు యాదవ్' టీజర్

సాయి వరుణ్ క్రియేషన్స్ బ్యానర్‌పై గెటప్ శ్రీను హీరోగా రూపొందిన చిత్రం రాజుయాదవ్... సూడో హీరోయిజం జోనర్‌లో రూపుదిద్దుకుంటునన ఈచిత్రాన్ని ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు.. కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడ క్షన్స్ కార్యక్రమాల్లో ఉన్న రాజుయాదవ్ టీజర్‌ను సంక్రాంతి కానుకగా శని వారం విడుదల చేశారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్‌లో లవ్ కామెడీతో పాటు మంచి ఎమోషన్స్ తో ఆసక్తిక రంగా ఉంది. హీరోయిన్ అకింత ఖరత్ స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్ట కుంది.. సాయి రామ్ ఉదయ్ విజువల్స్ బ్రిలి యంట్‌గా ఉన్నాయి. టీజర్‌కు హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం ఎక్స్‌ట్రార్డిన రీగా ఉంది.. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. టీజర్ రాజు యాదవ్‌పై క్యూరియాసిటీని పెంచింది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్య క్రమాలు పూర్తిచేసుకుని మార్చిలో ఈసినిమాను విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# సంస్కృతీ సమదర్శనం సంక్రాంతి



**భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను కలిపి పెద్దపండుగ అంటారు. మకర సంక్రాంతికి ముందురోజు భోగి. తర్వాతి రోజు కనుమ. నాలుగోరోజు ముక్కనుమ. ఆధ్యాత్మిక సాధనకు, వేద విహిత కర్మలకు, తీర్థ యాత్రలకు ప్రశస్తమైన కాలం ఉత్తరాయణం. సూర్యుడు ఉత్తర దిశకు ప్రయాణం చేస్తాడు అనారోగ్యానికి హితువైన వర్షాకాలం పోయి, చలి తగ్గుముఖం పడుతుంది. ఫలితంగా ఆరోగ్యం, ఆనందం వెల్లివిరుస్తుంది.**

. సూర్యుడు ఉత్తర దిశగా పయనించడమంటే, ఉత్తరాయణంలో దేవతలు మెలకువగా ఉంటారు కాబట్టి దైవాభిముఖంగా పయనించడమే అనేది ఉత్తరాయణ పరమార్థం. జీవుడికి, దేవతలకు, పితృదేవతలకీ ముగ్గురుకీ అతి పవిత్రమైనకాలం ఉత్తరాయణ పుణ్యకాలం. హరిదాసులు, గంగిరెద్దులు, బుడ బుడక్కులవాళ్ల వినోదాలు, కోడిపందేలు, ఎడ్ల పందేలు, గొర్రె పందేలు, కొత్త అల్లుళ్ళ రాకలు, అలుకలు, ఆటాపాటలు, కొత్తబట్టలు, పిండివంటలు, వేద పండిత సత్కారాలు, పెద్దలకు నమస్కారాలు, రంగవల్లుల పోటీలు, గొబ్బెమ్మలు, దానధర్మాలు,



గాలిపటాలు, పనివాళ్లకు బహుమానాలు ఈ మూడు పండుగలలో ఆధ్యాత్మిక సంప్రదాయ విశేషాలు.

సూర్యుడు మకరరాశిలోనికి ప్రవేశించే పుణ్య కాలమే మకర సంక్రాంతి. సమ్యక్+క్రాంతి= సంక్రాంతి. సమ్యక్ అంటే పవిత్రమైన. క్రాంతి అంటే మార్పు. పవిత్రమైన మార్పును తెచ్చేది సంక్రాంతి. ప్రకృతిలో ఆహ్లాదకరమైన మార్పు వస్తుంది. వేదంలో చెప్పబడిన 'చక్షోసూర్యో: అజాయత:' అనే సూక్తి ప్రకారం, మన దృష్టిని దృక్పథాన్ని అంతర్ముఖం కావించుకోవటానికి, బుద్ధిని సాధనతో పయనింపచేసుకోవటమే సంక్రాంతి ఆధ్యాత్మిక అంతరార్థం. మకర సంక్రమణ పుణ్య ఘడియలలో, స్నానం, గురు/దైవ దర్శనం, క్షేత్ర/తీర్థ పర్యటనం, ప్రదక్షిణం, భగవన్నామం, అతిథుల ఆదరణం, పెద్దల సేవనం, పవిత్ర గ్రంథ పఠనం, పితృకర్మలు విశేష ఫలాలు యిస్తాయి. మకర సంక్రాంతి రోజు పితృ తర్పణాలు వదులుతారు. బాగా సంతోషం కలిగిన సమయాన, దుంఖం తొలగిన క్షణాన పెద్దలను గౌరవించాలి. కావున గతించిన పెద్దలను మకర సంక్రాంతి నాడు కొలుస్తారు. అందుకే సంక్రాంతిని పెద్దల పండుగ అని కూడా అంటారు. కుటుంబంలో ఉన్న పెద్దలు అందరికీ దండాలు పెట్టి, వారిచ్చిన కానుకలు(డబ్బులు) తీసుకుంటారు. అందుకే కొన్ని ప్రాంతాల్లో ఈ రోజుని 'దండాల పండగ' అంటారు. మకర సంక్రాంతి రోజున దశ దానాలు చేస్తారు. గో (ఆవు), భూ (భూమి), తిల (నువ్వులు), హిరణ్య (బంగారం), ఆవునెయ్యి, బెల్లం, వస్త్రాలు, గోధుమలు వెండి ఉప్పు దశ దానాలు. శక్తికొలది అన్నీగాని కొన్ని గాని మకర సంక్రాంతి నాడు దానం చేస్తారు. వీటితో పాటు కూష్మాండ దానం చేస్తారు. కూష్మాండం అంటే తీపి గుమ్మడి పండు. గుండ్రంగా ఉంటుంది. భూగోళానికి సంకేతం. మకర సంక్రాంతి నాడు బలి చక్రవర్తి భూమి మీదకు వచ్చి, భూమిని పాలించడానికి, మహావిష్ణువు అనుమతి యిచ్చేడంటారు. అందుకు కూష్మాండ దానం చేస్తారు. సాయంత్రం శబరిమలలో జ్యోతి దర్శనం. సంక్రాంతికి నెల ముందు నుంచే అంటే ధనుస్సంక్రమాణం నుంచే పండుగ శోభ మొదలవుతుంది. ఆరోజు నుంచి గొబ్బెమ్మలు పెట్టటం. వైష్ణవ ఆలయాలలో గోదాదేవి పూజ, తిరుప్పావై మొదలుపెడతారు. గొబ్బెమ్మలు అంటే లక్ష్మీదేవి ఉపాసన, గోమయం (గోవుపేడ)ను కన్నె పిల్లలు ముద్దలుగా చేసి, పసుపు కుంకుమ, పూలతో అలంకరించి, బంతిపూలతో పూజిచేసి, ప్రదక్షిణలు చేసి నైవేద్యం పెడతారు. మూడు 'గ' కారాలకు ప్రతీకగా, మూడు గొబ్బెమ్మలను పెడతారు. ఒకటి గోపాలుడు, రెండోది గోవర్ధన గిరి, మూడోది పాడి పంటలకు అనవాలమైన గోవుకు ప్రతీకలు. ఎండిన గొబ్బెబ్మలను భోగి మంటలో వేస్తారు. ఇలా చేయటం వలన మంచి ఆలోచనలను ధార్మిక అభివృద్ధిని అగ్ని దేవుడు ప్రసాదిస్తాడు. ఫలితంగా ప్రతియిల్లు అభివృద్ధి చెందుతుందనేది



ఆధ్యాత్మిక అతర్థావిశ్వాసం. తిరుప్పావై కీర్తనలు/వారినామ సంకీర్తనలు దేవ ఋషి యజ్ఞాలు పితృతర్పణాలు పితృయజ్ఞం, బియ్యంపిండితో ముగ్గులు భూత యజ్ఞం. అతిథులకు, పేదలకు భోజనాలు మనుష్య యజ్ఞం. కాబట్టి ఈ పండుగలు పంచ మహాయజ్ఞాలు చేసేందుకు సహాయపడతాయి. 'గోవిందా హరి' అటూ హరినామ స్మరణతో, నిద్ర అనే తమస్సు నుండి లేపటమే హరిదాసు కీర్తనలు, సంస్కృతిలో ప్రధానమైన నగర సంకీర్తనకు యిది ప్రతీక. హరిదాసుకు అతని రాగిపాత్రలో బియ్యం పోయటం దాన గుణానికి సూచిక. ఇక ఎద్దులను గౌరవించటం. ఎద్దుడెక్కల నుంచి అమృతం కారుతుందని వేదం చెబుతోంది. డెక్కల నుంచి పొలాల్లో స్రవించిన అమృతం ఫలితంగా పంటల వృద్ధి జరుగుతుంది. అందుకని ఎద్దులను అలంకరించి పూజచేసి గౌరవిస్తారు. ఇక గంగిరెద్దులాట.

గంగిరెద్దులను అలంకరించి, పురాణాలోని అంశాలను ఆశక్తికరంగా సంభాషణల రూపంలో, ఆనందాన్ని అందించే కనువిందైన కళారూపం గంగిరెద్దులా. తిథి పట్టింపు లేని ఏకైక పండుగ భోగి. దక్షిణాయన ఆఖరి రోజు భోగి, భోగి అంటే భోగాన్ని అనుభవించేరోజు, ఈ కాలంలో అమ్మవారు పంటల రూపంలో ఇళ్లకు వస్తుంది. మానవాళి పాడి పంటలతో భోగ అనుభవిస్తుంది. భోగినాడు తెల్లవారుజామున, ఐహికమైన కోరికలను కాల్చి వేయటానికి సంకేతంగా, భోగి మంటలు వేస్తారు. లౌకికమైన కామాన్ని విడిచిపెట్టి, ఈశ్వర పరమైన కామాన్ని పొందాలనేదే భోగిమంటల ఆధ్యాత్మిక అంతర్థాం.



ఉపాసన పరంగా చూస్తే, దక్షిణాయణం ఉపాసనా కాలం, జీవుల ఉపాసన ఫలితంగా, భగవంతుని అనుగ్రహం కలిగి భోగం అనుభవించే రోజు భోగీ, మహావిష్ణువు బలిచక్రవర్తికి మోక్షం యిచ్చిందీ ఈ రోజే. భోగినాడు వైష్ణవ ఆలయాలలో గోదా రంగనాథుల కళ్యాణం జరుపుతారు. భోగినాటి సాయంత్రం చిన్నపిల్లలకు భోగిపళ్లుపోస్తారు. రేగిపండు లక్ష్మీనారాయణ ప్రతి రూపం. సూర్యునికి ప్రీతిపాత్రమైన పండు. అమ్మవారి అనుగ్రహం భోగినాటికి రేగుపండులో ప్రవేశిస్తుంది. అందుకనే రేగుపండ్లు కొబ్బరి ముక్కలు, చెరుకు ముక్కలు, బంతి పువ్వులు, చిల్లర పైసలు చిన్న పిల్లల తలమీదపోసి, దిష్ఠితీసి హారతి ఇస్తారు. భోగిపళ్ల పోయడం వలన, పీడలు తొలగి చిన్న పిల్లలకు ఆరోగ్యం సిద్ధిస్తుందనేది విశ్వాసం. భోగినాడు ఉదయం తలంటుపోసుకుని కొత్త బట్టలు వేసుకుంటారు. ఇక కనుమ. పశువుల పండుగ. పాడి పంటలతో గో/పశు సంతతి మానవాళికి చేసిన సేవలకు కృతజ్ఞతగా, గోవులను అలంకరించి ఊరేగిస్తారు. గృహిణులు గోపూజ చేసి, పొంగలి తినిపిస్తారు. పక్షులు తినేందుకు ధాన్యం వెన్నులను ఇళ్ళముందు, దేవాలయాలలోను వేళ్లాడ దీస్తారు. పశువుల పట్ల కృతజ్ఞతకు సాక్ష్యమే కనుమ పండుగ. కనుమనాడు మినుము ఖచ్చితంగా తింటారు. గారెలు వండుకుని తింటారు. మాంసాహారులు మాంసాహారం తప్పక తింటారు. కనుమనాడు కాకి కూడా ప్రయాణం చేయదనేది సామెత. ఎవరూ ప్రయాణాలు చేయరు. అందరూ తప్పనిసరిగా తలస్నానం చేస్తారు. తర్వాత రోజు ముక్కనుమ రోజున కూడా పశుసేవ చేస్తారు. సంస్కృతీ సంప్రదాయాలకుపై పండుగలు పట్టం కడతాయి. ఐహికమైన సుఖ సంతోషాలతో పాటు, ఆధ్యాత్మిక పరమైన ఐశ్వర్యాలను కూడా పండుగలు అందిస్తాయి. అంతరార్థాలను గ్రహించి సంక్రాంతి సందేశాన్ని అందుకోవటం అందుకో గలగటమే మనందరి కర్తవ్యం.

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

## మకర సంక్రాంతి శోభ



మకర సంక్రాంతి
మకర సంక్రాంతి
ముగ్గలు తీర్చి దిద్దిన
ముత్యాల ముగ్గుల శోభ
రంగు రంగుల రంగవల్లులు
పౌష్య లక్ష్మి కళా వైభవం
ప్రకృతి వసంత సంక్రాంతి
తెలుగింట కళ కళ లాడే
పండుగ శోభ మకర సంక్రాంతి
మహిళా లోకానికి ఆదర్శం
హిందూ సంస్కృతి మణి దీపం
గొబ్బెమ్మలను పూజిద్దాం
గోమాతను కొలుద్దాం
పశువుల పండుగ చేద్దాం
భోగిమంటలు వేద్దాం
చీకటి బ్రతుకుల్లో వెలుగులు
ఈ సంక్రాంతి వైభవం
తెలుగు వారి ప్రియమైన పండుగ
మధుర సంక్రాంతి మకర సంక్రాంతి
డూ డూ బసవన్న విన్యాసాలు
గంగిరెద్దుల హరిదాసు కీర్తనలు
ఉత్తరాయణ పుణ్యకాల పరమార్థం
ఈ మకర సంక్రాంతి
పచ్చని సంక్రాంతి!

-ఎల్. ప్రఫుల్ల చంద్ర

## చెలి చిట్కా



పకోడీలు మెత్తగా వస్తున్నాయా?
సెనగపిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి.

# చలిలో పిల్లల ఆరోగ్యం కోసం..

**తీసుకునే ఆహారం** విషయంలో మనమే మన కోరికల్ని కంట్రోల్ చేసుకోలేం. అలాంటిది పిల్లలెలా వింటారు. చలికాలమైనా ఐస్‌క్రీమ్ కావాలని, అనారోగ్యమని తెలిసినా పిజ్జా, బర్గర్లు తింటామని మారాం చేస్తుంటారు. ఇక ఈ క్రమంలో పిల్లల్ని నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పిల్లలకు అలవాటు చేయడం తల్లులకు కత్తి మీద సామే! అయితే చిన్నారులకు ఒక్కో ఆహార పదార్థాం అలవాటు చేసే క్రమంలోనే హెల్దీ ఆప్షన్స్ ఎంచుకోవాలని, ఈ క్రమంలో మన పూర్వీకులు పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను వారికి అలవర్చాలని సూచిస్తున్నారు నిపుణులు. ఇలా పిల్లలకు పసి వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తే.. పెద్దయ్యాక కూడా వారు అవే అలవాట్లను కొనసాగించే అవకాశం ఉందని, తద్వారా తల్లులకు తమ పిల్లల ఆరోగ్యం



విషయంలో ఎలాంటి దిగులూ ఉండదని చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉంటేనే అన్నీ సక్రమంగా జరుగుతాయి. అయితే పిల్లలు మాత్రం ఇవేవీ వినిపించుకోరు. అవి ఆరోగ్యానికి మంచివి కావు. అని చెప్పినా అవే కావాలని పట్టుబడతారు. పెద్దయ్యాక పిల్లలు ఇలా తయారుకాకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే వారికి ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవాటు చేయాలి. ఈ క్రమంలో మన పెద్దలు తమ పిల్లల విషయంలో పాటించిన చిట్కాలను, ఆరోగ్యకరమైన వంటకాలను మనమై మన పిల్లలకు అలవాటు చేయించాలి.

అనారోగ్యాలకు దూరంగా...

సీజన్ మారుతున్న కొద్దీ మనం ఎలాగైతే మన ఆహారపుటలవాట్లలో మార్పులు చేర్పులు చేసుకుంటామో.. పిల్లల విషయంలోనూ ఇది పాటించాలి. ఈ క్రమంలో తాజాగా, చక్కటి పోషకాహారంతో కూడిన పదార్థాలు అందిస్తే.. అవి వారిని ఆయా కాలాల్లో ఎదురయ్యే ఎన్నో అనారోగ్యాలకు దూరంగా ఉంచుతాయి. ఇక ఈ చలికాలంలో సాధారణంగానే పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. పైగా ఇది పండగల సీజన్ కూడా! ఇలాంటి సమయాల్లో స్వీట్స్, డెజర్ట్స్.. వంటివి చేసుకోవడం మామూలే. ఈ క్రమంలో చక్కెరకు బదులు బెల్లం, దాల్చినచెక్క పొడి.. వంటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. పిల్లలకు అటు ఆరోగ్యకరమైన ఆహారం, ఇటు అప్పుడప్పుడూ వారికి నచ్చిన ఆహారం అందిస్తూ వారి ఆహారపు కోరికల్ని అదుపు చేస్తే వాళ్లు మనం చెప్పిన మాట వింటారు. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ఎప్పుడైనా జలుబు, దగ్గు అనిపిస్తే ఆవిరి పట్టడంతో పాటు రోజూ రాత్రి పడుకునే ముందు పసుపు కలిపిన పాలు తాగించడం వంటివి చేయాలి. ❑

# పండక్కి రేగూ, చెరకూ !

సంక్రాంతి పండగలో కొన్ని పదార్థాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. సంప్రదాయం పేరు చెప్పి తిన్నా.. వీటి నుంచి అందే పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**రేగు:** ఈ కాలంలో దొరికే రేగి పళ్లను భోగి రోజు భోగిపళ్ల పేరుతో పిల్లల తలపై పోస్తారు. ఇలా చేస్తే దిష్టి పోతుందనీ, వారికి శక్తి అంది ఆయురారోగ్యాలూ పొందుతారని నమ్మకం. అంతేకాదు రథసప్తమి రోజున జిల్లేడు ఆకుపై ఈ పండ్లను ఉంచి పెద్దలూ స్నానం చేస్తారు. నమ్మకాలు ఎలా ఉన్నా.. వీటిల్లో పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ, పొటాషియం, జింక్ మాంగనీస్ వంటివెన్నో వీటి నుంచి అందుతాయి. వీటిని నేరుగా తినొచ్చు. వడియాల్లానూ పెట్టుకోవచ్చు. పచ్చళ్లూ చేసుకోవచ్చు. ఎలా తిన్నా.. వీటిని తినడం వల్ల రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఎముకలు ఆరోగ్యంగానూ ఉంటాయి.

**చెరకు..** సంక్రాంతి రోజున కట్టెల పొయ్యి మీద.. చేసే పొంగలిని



కలబెట్టడానికి చెరకు గడలను వాడుతుంటారు. అది అదనపు రుచిని తెచ్చిపెడుతుంది మరి. ఇక, చెరకులో ఉండే పోషకాల సంగతి అంటారా.. తక్షణ శక్తిని అందించడం దగ్గర నుంచి దంతక్షయం తగ్గించే వరకూ ఎన్నో. అతిదాహం, అతి వేడితో బాధపడేవారికి చెరకు చక్కటి పరిష్కారం చూపిస్తుంది. ఇందులో ఎక్కువగా ఉండే పీచు శరీరంలోని కొవ్వుని త్వరగా కరిగిస్తుంది. పిండిపదార్థాలూ, మాంసకృత్తులతో పాటు పొటాషియం, జింక్,ఫాస్ఫరస్, క్యాల్షియం వంటి ఖనిజాలూ, ఎ,బి,సి విటమిన్లూ సమృద్ధిగా ఉండటం వల్ల పోషకా లేమి సమస్య ఎదురు కాదు. దీనిలోని ఖనిజాలు దంతాలకూ, ఎముకలకూ బలాన్నిస్తే.. పీచు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇతర పోషకాలు మూత్రపిండాలూ, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ❑

# మినుప లడ్డు



**కావలసినవి:** మినపప్పు- అరకేజీ, పచ్చికోవా తురుము- ఒకటీస్పూను, బాదం పప్పుల పొడి-ఒకటీ స్పూను, పంచదార నీళ్లు-3 టీస్పూన్లు, ఏలకుల పొడి -అరటీస్పూను, నెయ్యి- ఒక టేబుల్ స్పూను, గార్నిషింగ్ కోసం బాదం పప్పులు-కొద్దిగా

**తయారీ :** మినపప్పుకు తగినన్ని నీళ్ల జతచేసి ఆరు గంటలు నానిన తరువాత, నీళ్ల వడకట్టి, పక్కన ఉంచాలి. స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగిచాలి. మినపప్పు జత చేసి సన్నని మంట మీద బంగారు రంగులోకి వచ్చేవరకు ఆప కుండా కలుపుతుండాలి కోవా తురుము జతచేయాలి. బాదం పప్పుల పొడి జత చేయాలి పంచదార నీళ్ల ఏలకుల పొడి జత చేసి ఆపకుండా కలిపి దింపి చల్లార్చాలి. ఉండలుగా చేసి, బాదం పప్పులతో అలంకరించాలి. ❑

# ముగ్గులు సులువుగా!


**పెద్ద పెద్ద వాకిళ్లు.. ముగ్గు పెట్టడం రోజువారీ ప్రక్రియలా ఉండేది ఒకప్పటి అమ్మాయిలకి! ఇప్పుడు చదువు, ఉద్యోగాల్లో పడి వాటికి సమయం కేటాయించేవారు తక్కువ. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండగ. మరి అప్పుడూ రాదని కూర్చోలేంగా! కొత్తగా ప్రయత్నిస్తోంటే.. ఈ చిట్కాలతో చక్కని రంగవల్లిక దిద్దేయండి.**

- ఏం వేయాలనుకుంటున్నారో పేపర్ మీద పట్టేయండి. ముగ్గుతో కష్టం కానీ పెన్సిల్‌తో సులువుగానే వేయొచ్చు. అలాగని తీర్చిదిద్దాల్సిన పనిలేదు. ఎలా వేయాలని అనుకుంటున్నారో గీసి, దేనిలో ఏ రంగు వేస్తే బాగుటుందో రాసి పెట్టుకుంటే సరి. ఎక్కువ మెలికలు, గీతల్లాంటివి పెట్టుకోవద్దు. ఒకసారి బోర్డర గీసుకుంటే రంగులు నింపేసి, మాయ చేసేలా ఎంచుకుంటే హిట్ కొట్టేయొచ్చు. ఒకసారి బాగుందనుకున్నాక చాక్‌పీస్‌తో నేలమీద గీయండి. తప్పు దొర్లినా తుడుచుకునే వీలుంటుంది. బాగుందా.. రంగులు నింపేసి.. మధ్యలో పూలు జిల్లితే చాలు.
- గీత సరిగా పడదు.. మొదటిసారి ప్రయత్నించే అందరికీ ఎదురేయ్య సమస్యే ఇది. అలాంటప్పుడు చిన్న ప్లాస్టిక్ డబ్బాలు. అవీ లేకపోతే పేపర్‌ని కోన్‌లా చేసి, దానిలో ముగ్గుపోయండి. కింద చిన్న రంధ్రం చేసి, దాని సాయంతో వేయండి. సమాన గీతలు వచ్చేస్తాయి. భిన్నరంగుల్ని లేయర్లుగా వేసి, వాటిమీద తెల్లని ముగ్గుతో చిన్న చుక్కలు, గీతలు పెట్టినా చూడముచ్చటగా కనిపిస్తుంది.
- అంత సమయం లేదు. శ్రమా మావల్ల కాదు అనిపిస్తే.. స్టెన్సిల్స్ తెచ్చుకోండి. ఇవి జల్లెడలా ఉంటాయి. నేలమీద పెట్టి దానిపై ముగ్గు జల్లి సమానంగా పరిచి, నెమ్మదిగా పైకి తీసేస్తే సరి. అందమైన చిన్న ముగ్గులు సిద్ధం. వాటిలో రంగులు దిద్దుకుంటే సరిపోతుంది.
- వివిధ రంగుల పూలు, ఆకులను తెచ్చేయండి. చాక్‌పీస్‌తో కావాల్సిన ఆకారాన్ని గీసుకొని వాటిల్లో పూల రేకలు, ఆకులతో నింపేసి.. మధ్యలో గొబ్బెమ్మలను ఉంచితే సరి. చేయడం సులువు. పర్యావరణ హితం..చూడటానికి బాగుంటుంది. ❑



# ముత్యాల ముగ్గు

కాసర సింధూరెడ్డి
జంగారెడ్డి గూడెం
ప.గో.జిల్లా





వీలును బట్ట చుక్కలు పెట్టుకోవాలి



మౌనిక
ఖజామల్‌పూర్

10 చుక్కలు
10 వరుసలు





పి.హారతి
సూళ్ళూరుపేట
తిరుపతిజిల్లా

13 చుక్కలు
3 వరుసలు
3 వరకు



ఎస్. శాంతికుమారి
సరూర్‌నగర్
హైదరాబాద్



19 చుక్కలు
3 వరుసలు
అటు ఇటు వదిలి
1 వరకు (పై వైపు)
రథం ఆకారంలో
పెట్టుకోవలెను





సి. రాజ్యలక్ష్మి
ఎ.ఎస్.రావు నగర్
హైద్రాబాద్

13 చుక్కల నుండి
7 చుక్కల వరకు మధ్య



# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

**ప్రారంభోత్సవం**

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్

## సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

**నరేంద్ర మోదీ**
ప్రధాన మంత్రి
(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

**తేది : 15 జనవరి, 2023**

**సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**



## సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే - సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగ్‌జన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతటవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- 360° రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్‌ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

| 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | | ↓ స్టేషన్లు ↑ | 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | |
|---|---|---|---|---|
| బయలుదేరుట | చేరుట | | బయలుదేరుట | చేరుట |
| 05:45 | ---- | విశాఖపట్నం | ---- | 23:30 |
| 07:55 | 07:57 | రాజమండ్రి | 20:58 | 21:00 |
| 10:00 | 10:05 | విజయవాడ | 19:00 | 19:05 |
| 11:00 | 11:01 | ఖమ్మం | 17:45 | 17:46 |
| 12:05 | 12:06 | వరంగల్ | 16:35 | 16:36 |
| ---- | 14:15 | సికింద్రాబాద్ | 15:00 | ---- |

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

## వీరి సమక్షంలో

**డా॥ తమిళిసై సౌందర్య రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

**భారతీయ రైల్వేలు**
www.indianrailways.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.